01ATP31F_01ATP31F.qxd 01-04-2024 AM 12:01 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 01 ఏప్రిల్ 2024 పేజీలు : 04

తెలుగుదేశం పార్టీకి రాజీనామా..

- జగన్ సమక్షంలో పార్టీలో చేరనున్న అత్తారు

కదిరి, మార్చి 31 ప్రభాతవార్త

కదిరి తెలుగుదేశం పార్టీకి మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మ ఈడియా సమావేశంలో తెలిపారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే అత్తారు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీకి రాజీనామా లేఖను జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబుకు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల కాలం తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేగా, విప్‌గా కొనసాగానని, పార్టీ అధికారంలో లేకపోయినా కార్యకర్తలకు, నాయకులతో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తు వచ్చానన్నారు. తనకు మైనార్టీలకు చేసిన ద్రోహంపై ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో తాను అభివృద్ధి చెందుతున్న కొంత మంది ఓర్వలేక సమావేశంలో అవమానం చేశారన్నారు. ఇవి బరించలేకనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

నేడు జగన్ సమక్షంలో చేరిక

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నేడు 1న సోమవారం కదిరి పర్యటనకు బస్సు యాత్రలో భాగంగా వస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో వైసీపీలో చేరుతున్నట్లు కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా తెలిపారు. ముస్లిం మైనార్టీలంతా తమకు సహకరించాలని ఆయన కోరారు.

◀పార్టీకి రాజీనామా లేఖను చూపుతున్న మాజీ ఎమ్మెల్యే అత్తారు

ఇప్పటికే నా నిర్ణయం పార్టీ అధిష్టానానికి తెలిపాను

- అనుకూల ఫలితం వస్తుందని ఆశిస్తున్నా
- రాకపోతే నా నిర్ణయాన్ని అమలు చేస్తా
- ప్రాణం ఉన్నంత వరకూ ధర్మవరం ప్రజలకు సేవ చేస్తా
- గోనుగుంట్ల సూర్యనారాయణ

మాట్లాడుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ, హాజరైన ఆత్మీయులు

ధర్మవరం టౌన్, మార్చి 31 ప్రభాతవార్త

నా నిర్ణయాన్ని ఇప్పటికే బిజెపి అధిష్టానికి తెలిపానని, దానిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని కూడా తనకు తిరుగు సమాచారం వచ్చిందని గోనుగుంట్ల సూర్యనారాయణ తెలిపారు. తనకు అనుకూలంగా ఫలితం వస్తుందని ఆశిస్తున్నానని, ఒకవేళ రాకపోతే కార్యకర్తలతో సంప్రదించి తన నిర్ణయాన్ని అమలు చేస్తానని ఆయన భావోద్వేగంతో అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో కార్యకర్తలు, అనుచరులు, అభిమానులు, శ్రేయోభిలాషులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఇచ్చిన సలహాలు, సూచనలను ఆయన ఆలకించారు. అనంతరం గోనుగుంట్ల మాట్లాడుతూ ప్రాణాలు ఉన్నంతవరకూ అధికారంలో ఉన్నా, లేకున్నా ధర్మవరం ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. 1994 ఎన్నికల్లో ధర్మవరం, పెనుకొండ నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థుల గెలుపుకోసం శాయశక్తులా పనిచేయడంతో పాటు చెరొక లక్ష రూపాయల ప్రకారం విరాళం కూడా ఇచ్చినట్లు తెలిపారు. 1999 ఎన్నికల్లో కూడా ఎంతో ఖర్చుచేసి ధర్మవరం టిడిపి అ భ్యర్థిని గెలిపించగా ఆ డిక్లకేషన్ ఫారాన్ని కేతిరెడ్డి సూర్యప్రతాప్‌రెడ్డికి అమ్ముకున్నది పదమటివారు(పరిటాల) కాదా అంటూ ఆరోపించారు. ఆనాడే ధర్మవరంను నాశనం చేయాలని, తాము తప్ప ఎవ్వరూ అభివృద్ధిలోకి రాకూడదన్న దురాలోచనకు పునాధి పడిందని వాపోయారు. 2008లో యువగర్జనతో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని తెలిపారు. 2009 ఎన్నికల సందర్భంగా చంద్రబాబునాయుడు తనకు ఫోన్‌చేసి బిఫారం ఇస్తాను రమ్మనారని, తాను తక్షణం హైదరాబాదు వెళ్ళి చంద్రబాబును కలవగా ధర్మవరంను సిపిఐకు కేటాయించినట్లు చెప్పారని వాపోయారు. ఒక నాయకురాలు అడ్డుపడడంవల్లనే తనకు బిఫారం రాలేదని తరువాత తెలిసిందని పరిటాల సునీతను పరోక్షంగా ప్రస్తావించారు. సిపిఐ అభ్యర్థి జగదీష్‌ను అఖండ మెజారిటీతో గెలిపిస్తామని చంద్రబాబుకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గెలిపించారని మండిపడ్డారు. స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీచేసిన తనకు రెండవ స్థానం దక్కిందన్నారు. తన ఓటమికి 2009లో పరిటాల కుటుంబం బీజం వేసిందని వాపోయారు. తరువాత చంద్రబాబు తనకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారన్నారు. ఆ ఐదేళ్ళలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు హత్యలకు గురయ్యారని, వాటికి వ్యతిరేకంగా పోరాడినట్లు తెలిపారు. 1994 ఎన్నికల్లో

మిగతా 3లో...

ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపిలో టికెట్ల చిచ్చు..

- పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్ బాషా
- ఇండిపెండెంట్లుగా బరిలో దిగాలనే ఆలోచనలో ప్రభాకర్ చౌదరి, వరదాపురం సూరి - అదే కోవలో గుంతకల్లు జితేంద్ర గౌడ్..

ప్రభాకర్‌చౌదరి

గోనుగుంట్ల సూర్యనారాయణ

జితేంద్రగౌడ్

గుండుమల తిప్పేస్వామి

అనంతపురం, మార్చి 31 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీలో ఎన్నికల టికెట్ల చిచ్చు కొనసాగుతోంది. టికెట్టు దక్కని అభ్యర్థులు అలకపాన్పు వీడటం లేదు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తే.. ఇతరులకు టికెట్లు ఇవ్వడం ఏంటి, డబ్బులకు అమ్మడమేంటంటూ తెలుగు తమ్ముళ్లు ఆక్రోశానికి గురవుతున్నారు. అందులో భాగంగా ఆయా నియోజవర్గాల్లో నిరసనలకు దిగుతున్న విషయం తెలిసిందే. అనంతపురం అర్బన్, గుంతకల్లు, కదిరి, ధర్మవరం, మడకశిర, కళ్యాణదుర్గం తదితర నియోజకవర్గాల్లో అసంతృప్తులు, ఆగ్రహ జ్వాలలు కొనసాగుతున్నాయి. అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న ప్రభాకర్ చౌదరికి టికెట్ దక్కక పోవడంతో ఆయన మద్దతు దారులు టిడిపి కార్యాలయంపైనే దాడి చేసి విధ్వంసాన్ని సృష్టించి పార్టీ జెండాలను, ప్లెక్సీలకు నిప్పు పెట్టారు. ఆదివారం తన మద్దతు దారులు, టిడిపి కార్యకర్తలు, నాయకులతో ప్రభాకర్ చౌదరి ఆత్మీయ సమావేశం నిర్వహించి పార్టీ అధిష్టాన వర్గం టిడిపి టికెట్ విషయంలో పునరాలోచించకపోతే కార్యకర్తల కోరిక మేరకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు కూడా సిద్ధమని ప్రభాకర్ చౌదరి ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గుంతకల్లు నియోకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ఉన్న మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ కూడా తనకు టికెట్ దక్కక్క పోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా బరిలో దిగాలన్న ఆలోచనలో ఉన్నట్లు ఆమేరకు కార్యకర్తల నుంచి ఒత్తిడి ఉన్నట్లు సమాచారం. ధర్మవరం స్థానపు టికెట్ కోసం బిజెపి తరుపున మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తీవ్రంగా ప్రయత్నించారు. తనకే టికెట్ దక్కుతుందని చివరి వరకు ఆశించాడు. ధర్మవరం స్థానం టికెట్ దక్కకపోవడంతో రాబోయే ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా బరిలో దిగి తన అదృష్ట్యాన్ని పరిక్షించుకోవాలని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ గట్టి పట్టుదలతో ఉన్నట్లు ఆ మేరకు కార్యకర్తలు,మద్దతు దారుల నుంచి ఒత్తిడి ఉన్నట్లు తెలుస్తోంది. ధర్మవరం శాసనసభ టికెట్ స్థానం కోసం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఎవరికివారు తీవ్రంగా ప్రయత్నించారు. ప్రస్తుతం ఆ ఇద్దరు నాయకులు ఒకరిపై ఒకరు సెటైర్లు వేసుకుంటుండటంతో రాజకీయం రసవత్తరంగా మారింది. కదిరి శాసనసభ స్థానం టికెట్ మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా వివిధ రూపాల్లో ప్రయత్నించారు. తనకు కదిరి టికెట్ ఇవ్వలేదన్న కారణంతో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం ఒక లేఖద్వారా టిడిపి నాయకుడు చంద్రబాబునాయుడుకు పంపారు. సోమవారం రోజు మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్ బాషా సీఎం జగన్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకునే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. మడకశిర టిడిపి నేత, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కూడా తన మద్దతు దారునికి మడకశిర టిడిపి టికెట్ ఇవ్వలేదని తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మడకశిర టిడిపి టికెట్‌ను మార్పుదల చేసి టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్.రాజుకు ఇవ్వాలని ఇప్పటికీ పార్టీ అధిష్టాన వర్గంపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలియవచ్చింది. మార్పులు, చేర్పుల జాబితాలో ఎంఎస్.రాజు పేరు వెలువడుతుందని గుండుమల తిప్పేస్వామి మద్దతు దారులు ఎదురు చూస్తున్నట్లు సమాచారం. కళ్యాణదుర్గం టిడిపి ఇన్‌చార్జ్‌గా ఉన్న ఉమా మ హేశ్వర్‌నాయుడు తనకు టికెట్ దక్కక పోవడంతో ఇప్పటి వరకు అజ్ఞాతంలో ఉంటూ వచ్చారు. శనివారం రోజు అకస్మాత్తుగా ఉమామహేశ్వర్‌నాయుడుని వైసీపీలోకి రావాలని ఆ పార్టీ నేతలు కలవడం, శనివారం రోజు కర్నూలు జిల్లా పర్యటనలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ఉమామహేశ్వర్‌నాయుడు, ఆయన మద్దతు దారులు వైసీపీ తీర్థం పుచ్చుకోవడం గమనించ దగ్గ విషయం. అనంతపురం పార్లమెంట్ టిడిపి టికెట్ కోసం జెసి పవన్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి తనయుడైన జెసి పవన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో అనంతపురం లోక్ సభకు టిడిపి తరుపున పోటీ చేసి ఓడిపోయారు. మళ్లీ ఈ ఎన్నికల్లో పోటీ చేసి తన సత్తా చాటాలని జెసి పవన్‌రెడ్డి ప్రయతి ్నంచినా ఫలితం దక్కలేదు. దీంతో జెసి పవన్‌రెడ్డి మద్దతు దారులు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు ఈ విధంగా పలు నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్లు అసంతృప్తిలో ఉండటం విశేషం.తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మాత్రం తమ పార్టీలో అసంతృప్తులు టికప్పులు తోపాను లాంటివని అన్ని సర్దుకు పోతాయని చెబుతున్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అందరితో మాట్లాడి అన్ని సరిదిద్దుతాడని పార్టీ సీనియర్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులునిగా ప్రభాకర్‌చౌదరిని అసంతృప్తి నుంచి బయటపడేయాలని పార్టీ నేతలు ఆలోచిస్తున్నట్లు తెలియవచ్చింది.

రానున్న ఎన్నికల్లో దళితులు తమ సత్తా చాటాలి

- దళిత అత్మీయ సమావేశంలో గర్జించిన దళితనేతలు - దళిత సమ్మేళన మహాసభ వేలాదిగా తరలివచ్చిన మహిళలు-పురుషులు

మహాసభలో ప్రసంగిస్తున్న టిడిపి రాష్ట్ర దళిత నేత ఎం.ఎస్.రాజు, టిడిపి అభ్యర్థి అమిలినేని, వేలాదిగా హాజరైన దళితులు

కళ్యాణదుర్గం, మార్చి 31 ప్రభాతవార్త :

దళిత ద్రోహి జగన్మోహన్‌రెడ్డికి ఓటు అయుధంతో బుద్ధి చెప్పాలని, రానున్న ఎన్నికల్లో దళితులు తమ సత్తా చాటాలని, తెలుగుదేశంతోనే దళితులకు రక్షణ,భద్రత సాధ్యమని, రద్దు చేసిన 27 పథకాలను మరలా ప్రారంభించుకుని దళితుల అభివృద్ధి చేసుకుందామని దళితుల రాష్ట్ర నేత ఎం.ఎస్.రాజు పిలుపునిచ్చారు. అదివారం తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రజావేదిక ప్రాంగణంలో నిర్వహించిన దళిత అత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గవ్యాప్తంగా వేలాదిగా దళితులు తరలిరావడంతో సభావేదిక ప్రాంగణమంతా జనంతో కిక్కిరిసి పోయింది.కేకలు, కేరింతలతో సభ దద్దరిల్లి పోయింది. దళితులు ఉత్సాహానికి వేదిక పరాకాష్టగా మారింది.నభూతో నభవిష్యతిగా సాగిన దళిత అత్మీయ సమ్మేళనానికి స్థానిక తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర నేత ఎం.ఎస్.రాజు ప్రసంగిస్తూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ రాజ్యాంగబద్ధంగా దళితులకు కల్పిన రక్షణ చట్టం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో అభాసుపాలైందని, కులవివక్షత పరాకాష్టకు చేరుకుందని మండిపడ్డారు. కరోసా సమయంలో విధులు నిర్వహించేందుకు మాస్కులు కావాలన్న డా॥ సుధాకర్‌ను అత్యంత దారుణంగా అవమానించి చివరకు అయన మరణానికి కారణమయ్యారని దుయ్యబట్టారు. దళిత డ్రైవరు శవాన్ని ఇంటికి పార్సల్ చేసిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. దళిత మహిళలపై అత్యాచారాలకు అంతులేకుండా పోయిందన్నారు. దళితలకు చెందిన 27 పథకాలను రద్దు చేసి, దళితుల జీవన విధానాలను బజారుకీడ్చారని ఎద్దేవా చేసారు. నా ఎస్సీ, నా బిసీ అని సంభోదించే జగన్మోహన్‌రెడ్డి మాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు.అదుక్కుంటే వచ్చేది ముష్టని, పోరా డితే వచ్చేది హక్కని, కనుక దళితులందరూ పోరాటంతో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.

దళిత సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం - అమిలినేని సురేంద్రబాబు:

దళితుల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని,దళితుల సమస్యల పరిష్కారం కోసం తానెపుడూ అందుబాటులో ఉంటానని కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు.దళిత అత్మీయ సమ్మేళనంలో అయన ప్రసంగిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రద్దు చేసిన 27 దళిత పథకాలను మరలా సాధించుకుందామని, సమర్థుడైన చంద్రబాబునాయుడు పాలనలో దళిత ప్రగతి సాధ్యమన్నారు. దళిత అభివృద్ధి కోసం తానెపుడూ పనిచేస్తామన్నారు.ఎవరికీ ఏ అపద వచ్చినా, సమస్య ఉన్నా తన వద్దకు నేరుగా దళితులు రావచ్చని వారి సమస్యలు తీర్చేందుకు సిద్ధంగా ఉంటానన్నారు. ఈ సందర్భంగా దళితులు పలువురు మంచివారు, మనసున్న వారు అమిలినేని సురేంద్రబాబును గెలిపించాలంటూ గర్జించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గవ్యాప్తంగా తరలివచ్చిన నాయకులు అవుల తిప్పేస్వామి,, కొల్లాపురప్ప,అక్కులప్ప,మహిళా ప్రజాప్రతినిదులు ప్రసగించగా, మల్లిపల్లి నారాయణ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కూటమి జనసైనికులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారు

- జగన్ పర్యటనపై కందికుంట ఫైర్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి అభ్యర్థి కందికుంట

కదిరి, మార్చి 31 ప్రభాతవార్త

రాష్ట్రపట ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రలో భాగంగా కదిరి నియోజకవర్గానికి వచ్చే ముందు గత సార్వత్రిక ఎన్నికల ముందు రాష్ట్రంలో, ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు, మాటలు ఎంత వరకు నెరవేర్చారో సమాధానం చెప్పాలని నియో జకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను న ఎరవేర్చకపోతే రాజకీయాల నుంచి బహిష్కరణ చేయాలని చెప్పిన మాటలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ఉందు ఇచ్చిన హామీలలో 90శాతం హామీలు అవద్దవు హామీలుగానే మిగిలిపోయాయన్నారు. ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చిన వారం లోపే ఉద్యోగులకు సంబంధించి సిపిఎస్‌ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని, ఆ ఆహామిని ఎంత వరకు న ఎరవేఆర్చని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో సంపూర్ణ మధ్యపాన నిషేదం చేస్తామని మహిళలకు మో సపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుంగలోకి తొక్కి సొంత మద్యం అమ్ముతున్నామని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో మద్యపానం అమలు చేసిన తర్వాతనే మహిళలతో ఓటు అడుగుతాననిజగన్ చె ప్పారని, నేడు మళ్లీ ఏ ముఖం పె ట్టుకుని మేమంతా సిద్దం పేరుతో ఓట్లు అడగడానికి వస్తున్నారని నిలదీశారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ అమ్మఒడి ఇస్తామని ప్రగల్భాల్ పలికిన

మిగతా 3లో...

పార్టీ మారే ప్రసక్తే లేదు

- కార్యకర్తల నిర్ణయం మేరకే నడుచుకుంటా
- ఆత్మీయ సమావేశంలో అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, మార్చి 31 ప్రభాతవార్త

పార్టీ మారే ప్రసక్తే లేదని కార్యకర్తల అభిప్రాయం మేరకే నడుచుకుంటానని, వారు కష్టాలలో వెంట ఉన్నారని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. ఆదివారం నగరంఒలని కమ్మభవన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి వేలాదిగా జనం తలివచ్చారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. అనేక దశాబ్దాలుగా రాజకీయంగా ప్రయాణంచ ఏశామని, ప్రయాణంలో భాగంగా ఆత్మీయుల కలయికలు ఏర్పాటు చేద్దామని పిలుపు ఇవ్వడంతో, స్వచ్ఛందంగా తరలి వచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని అందరి అభిప్రాయాలు తీసుకుంటామన్నారు. పార్టీ మారాలంటే ఎప్పుడో మారవచ్చు ఏ తప్పు ఎక్కడ చేయలేదు, ఆస్తులు అమ్ముకొని రాజకీయం చేశాం ఎట్టి పరిస్థితుల్లో పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. కార్యకర్తల అభిప్రాయం ప్రకారం నడుచుకుంటామని, వారు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయమంటే చేస్తామన్నారు. కష్టాలలో నష్టాలలో ఉన్నటువంటి వారే బంధువలని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నిన్నటి వరకు రాజ్యసభకు పంపిస్తామని అనేక ఆఫర్లు వచ్చాయని, అధినాయకుని మీద నమ్మకం ఉందని, కార్యకర్తలు సంయమనం పాటించాలని పేర్కొన్నారు. ప్రజలకు జవాబుదారీగా పని చేశానని రాయలసీమలో ముఠా తగాదాలు ఆపాలని సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తిగా ఫ్యాక్షనిజం రూపుమాపడానికి కృషి చేశామన్నారు. పార్టీలో ఉన్నా లేకపోయినా ఈ ఊరు బాగుపడాలని కృషి చేశ్శానని, నాకు ఎవరితో శత్రుత్వం లేదని అన్ని పార్టీల నాయకులు ఫోన్ చేసి మీకు అన్యాయం జరిగిందని, పేర్కొన్నారని తప్పును.. తప్పు అని చెప్పే వ్యక్తిత్వం నాదని, గన్ మెన్ లేకుండా రాష్ట్రమంతా పర్యటించగల ధైర్యం ఉందన్నారు. నాలాంటి వాడు శాసనసభ్యుడు అయితే పార్టీకి అవసరమని చంద్రబాబుకు గుర్తు చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్‌చార్ ్జలు, మాజీ కార్పోరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, వివిధ సాధికారిక కమిటీ నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

వలస ఓటర్లు ఎన్నికలకు ముందే గ్రామాలకు చేరుకొని ప్రచారం నిర్వహించండి

- పార్టీ పరిశీలకుడు అశోక్‌కుమార్, ప్రతాప్‌రెడ్డి
- సరిహద్దు ఓటర్ల సమస్యలు పరిష్కారంకు ఓ ప్రతినిధిని ఏర్పాటు చేయండి: రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మడకశిర వైసీపీ అబ్జర్వర్ అశోక్‌బాబు

మడకశిర టౌన్, మార్చి 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో 2024లో ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో వలస ఓటర్లే విజయ అవకాశాలను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది కావున తప్పకుండా వారం రోజులు ముందుగా గ్రామాలకు చేరుకొని వైకాపా విజయానికి కృషి చేయాలని వైకాపా ఓటర్లను బెంగుళూరులో పార్టీ పరిశీలకులు అశోక్‌కుమార్, ప్రతాప్‌రెడ్డి కోరారు. వలస ఓటర్ల కోసం బెంగుళూరులో వైకాపా ఆధ్వర్యంలోపెద్ద ఎత్తున సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక మంది వైకాపా నేతలు పాల్గొని వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి ఈరలక్కప్పను, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాతమ్మను అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

సరిహద్దు వలన ఓటర్లకు సేవలందించడానికి ఓ ప్రతినిధిని ఏర్పాటు చేయండి : రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి

కర్ణాటక రాజధాని బెంగుళూరులో ఆంధ్ర సరిహద్దుప్రాంతాలకు చెందిన వలస ఓటర్లు అధిక స్థాయిలో ఉన్నారని వారి సమస్యలు పరిష్కరించడానికి ఒక ప్రతినిధిని ఏర్పాటు చేయాలని ఈ విషయాన్ని మంత్రి పెద్దిరెడ్డి దృష్టికి, పార్టీ పరిశీలకులకు తీసుకెళ్లి పరిష్కరించాలని ఆయన కోరారు. సరిహద్దు ప్రాంతాలైన మడకశిర, హిందూపురం, తదితర ప్రాంతాలతోపాటు చిత్తూరు సరిహద్దు ప్రాంత వాసులు కూడా ఇక్కడ నివాసం ఉన్న నేపథ్యంలో వారందరి సహకారాన్ని నిరంతరం పొందడం కోసం ప్రతినిధిని ఏర్పాటు చేసి వారికి ఇక్కడ సహాయ సహకారాలు అందించే విధంగా చేయూతను అందించాలని ఆయన కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి

02ATP31_02ATP31.qxd 31-03-2024 PM 11:37 Page 1

బిసిలను అభివృద్ధి చేసిన ఘనత టిడిపికే దక్కుతుంది

- హిందూపురం టిడిపి ఎంపి అభ్యర్థి బికె పార్థసారథి

సమావేశంలో మాట్లాడుతున్న తేదేపా ఎంపి అభ్యర్థి బికె పార్థసారథి

లేపాక్షి, మార్చి 31 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి వెనుకబడిన వర్గాల వారిని అభివృద్ధి పర్చడంలో తెలుగుదేశం పార్టీ ముందు వరుసలో నిలిచిందని హిందూపురం తేదేపా ఎంపి అభ్యర్థి బికె పార్థసారథి పేర్కొన్నారు. ఆదివారం లేపాక్షిలో మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, హిందూపురం ఎంపి అభ్యర్థి బికె పార్థసారథి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి వెనుకబడిన వర్గాల వారికి రాజకీయమేంటో నేర్పుతూ వారి అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసిందన్నారు. బిసిలందరూ కలిసి కట్టుగా పనిచేస్తే హిందూపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయం సాధిస్తారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసిలను మోసం చేశారన్నారు. బిసి కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులు ఇస్తానన్న జగన్‌మోహన్‌రెడ్డి దాని జోలికి వెళ్లలేదన్నారు. హిందూపురం నియోజకవర్గానికి స్థానికేతరులను అభ్యర్థులను నియమించారని వైసిపి నాయకులు గగ్గోలు పెడుతున్నారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంపి అభ్యర్థిని బళ్లారి నుండి ఎమ్మెల్యే అభ్యర్థిని బెంగుళూరు నుండి రప్పించారని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే బాలకృష్ణ స్థానికేతరుడైన హిందూపురం నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. తాను ఎక్కడ వున్న హిందూపురం నియోజకవర్గం అభివృద్ధి వైపే దృష్టి సారిస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బికె పార్థసారథి, హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, బేవనహల్లి ఆనంద్, నాగలింగారెడ్డి, మారుతిప్రసాద్, శరివారం కిష్టప్ప, వెంకటేష్, సిటి ఆంజనేయులు, కొండూరు ప్రభాకర్‌రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ అభి, జనసేన నాయకులు బాలాజీ, లోకేష్, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానేపల్లిలో వైసిపి ఇంటింటా ప్రచారం

సంక్షేమ పథకాలను వివరిస్తున్న దీపిక

లేపాక్షి, మార్చి 31 ప్రభాతవార్త

మండలంలోని మానేపల్లి, గౌరిగానపల్లి గ్రామాల్లో హిందూపురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక పర్యటించారు. ఆదివారం వైసిపి మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు లీలావతి, మండల అగ్రి బోర్డు చైర్మన్ ప్రభాకర్‌గౌడ్, సర్పంచులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎంపి అభ్యర్థి శాంతమ్మ

పూజల్లో పాల్గొన్న ఎంపి అభ్యర్థి శాంతమ్మ

లేపాక్షి, మార్చి 31 ప్రభాతవార్త

లేపాక్షి మండలం చోళసముద్రం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారి పునఃప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆదివారం అమ్మవారిని హిందూపురం వైసిపి ఎంపి అభ్యర్థి శాంతమ్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా లేపాక్షి ఆలయం చైర్మన్ రామానందన్ ఆమెను సన్మానించి సాంప్రదాయ బద్ధంగా పసుపు, కుంకుమ, గాజులు, చీర, తీర్థప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ వైస్‌పర్సన్ ఇంద్రజ, ధర్మకర్త కేశవ మూర్తి, రంగనాయకులు, గ్రామస్తులు, వైసిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు లోకేష్, నాయకులు జయచంద్ర, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

లే ఔట్ హద్దులు చెరిపేసిన గుర్తు తెలియని వ్యక్తులు

- బెంబెలెత్తుతున్న రియల్ వ్యాపారులు

పెనుకొండ, మార్చి 31 ప్రభాతవార్త

పెనుకొండ పట్టణంలో వెలసిన ఓ లే అవుట్ హద్దులను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు ఆల్విన్ ఫ్యాక్టరీ సర్వే నెంబర్ 453/2ఎ, 3ఎ, 453/1బిలో 6 ఎకరాల్లో తాడిపత్రికి చెందిన ఎస్టేట్ వ్యాపారి లే అవుట్ వేశారు. కొన్ని ప్లాట్లు అమ్ముడు పోయాయి. ఈ నేపథ్యంలో ప్లాట్లకు హద్దులు వేసి రాళ్లను గుర్తు తెలియని వ్యక్తులు ఎక్స్‌వెటర్ సహాయాంతో రాత్రి సమయంలో తొలగించారు. ఈ ఘటన చోటు చేసుకున్న లే ఔట్‌లోనే మంత్రి ఉషా శ్రీ చరణ్ నివాసం ఉండడం చర్చనీయాంశమైంది. గతంలో ఇలాంటి సంఘటనలు పట్టణంలో ఎక్కడ జరగలేదని రియల్ వ్యాపారులు చేర్చించుకుంటున్నారు. లే ఔట్‌కు అన్ని అనుమతులు ఉన్నాయని అధికారులు తొలగించాలంటే పగటిపూట వచ్చి తొలగిస్తారని రాత్రిళ్లు అధికారులు వచ్చి తొలగించేందుకు అవకాశం లేదని రియల్ వా వ్యాపారాలు అంటున్నారు. ఎవరో కావాలనే కక్ష గట్టి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని పట్టణంలో చర్చలు సాగుతున్నాయి. ఇలాగే కొనసాగితే రియల్ ఎస్టేట్ వ్యాపారం నిలిచిపోతుందని వ్యాపారులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వాలంటీర్లను విధులకు దూరం పెట్టడం దుర్మార్గం

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధరరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి రూరల్ మార్చి31 ప్రభాతవార్త

ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న వాలంటీర్లను ఎన్నికల కోడ్ నెపంతో వారి విధులకు దూరం పెట్టడం దుర్మార్గమని శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మండిపడ్డారు.ఆదివారవ స్థానిక వైసిపి కార్యలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ ద్వారా గాంధీజి కలలు కాన్న గ్రామస్వరాజ్యం తెచ్చిన ఘనత జగన్‌కే దక్కుతుందని పెర్కొన్నారు.ప్రతి నెల 1వ తేదినే వృద్ధులకు, వికలాంగులకు, వితంతువుల ఇంటి వద్దకే వెళ్లి ఫెంక్షన్ పంపిణీ చేసే వాలంటీర్లను, చంద్రబాబు సిటిజన్ ఆఫ్ డెమక్రసి పేరిట నిమ్మగడ్డ రమేష్ ద్వారా ఎన్నికల కమీషన్ వద్ద వాలంటీర్ల పై ఫిర్యాదు చేయడం వల్ల వారిని ఎన్నికల సమయంలో దూరం ఉంచారన్నారు.దీంతో ఫెంక్షన్‌లు తీసుకునే వృద్ధులు, వికలాంగులు సచివాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అలాగే ఒక సాధారణ టిప్పర్ డ్రైవర్‌ను సింగనమల వైసిపి అభ్యర్థిగా జగన్ ప్రకటించడంతో జీర్ణించుకోలేని చంద్రబాబు అసత్య ఆరోపనలు చేస్తురన్నారు.సాధారణ కూలీలు,డ్రైవర్ లు ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హులు కారా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు.ఎన్నికల కోసం జనసేనాను పావులా వాడుకుంటున్నాడని,సొంత మామకే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు పవన్ కు ద్రోహం చేస్తాడనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. మాజీమంత్రి పల్లె పార్టీలో ఉన్న కార్యకర్తలకే మళ్లిమళ్లి కండువాలు కప్పి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.నల్లమాడ మండలం కుటాలపల్లి లో ఇటీవల టిడిపి నాయకుల మధ్య విభేదాలతో జరిగిందని దానిని కూడా శవరాజకీయలు చేస్తు పల్లె పబ్బం గడుపుతున్నారన్నారు. వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని జగన్ సునామీలో వీరందరూ కొట్టుకొనిపోండం ఖాయమని దుద్దుకుంట ధీమా వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో ప్రత్యర్థుల పై కేసులు లేవాని పల్లె హయాంలో సొంతపార్టీ వారిపైనే కేసులు పెట్టిన ఘనత పల్లెకి మాత్రమే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో పట్టణ,రూరల్ కన్వీనర్‌లు రంగారెడ్డి,గంగాద్రి,నాయకులు నర్సా రెడ్డి,మాధవరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ సూర్యగౌడ్,శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

హిందూపురం, మార్చి 31 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆదివారం హిందూపురం వైసిపి నాయకులు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. హిందూపురం రూరల్ మండలం పూలకుంట, మరువపల్లి గ్రామాల్లో ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మధుమతి తదితరులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేసి నేడు గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరవేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి దీపికను గెలిపించాలని దీపిక అత్త రత్నమ్మ గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు.

కడుపునొప్పి భరించలేక విద్యార్థిని ఆత్మహత్య

ధర్మవరం రూరల్, మార్చి 31 ప్రభాతవార్త

రాజేశ్వరి (ఫైల్‌ఫోటో)

ధర్మవరం పట్టణంలో కేతిరెడ్డి కాలనీలో నివాసం ఉంటూ, చింత శారద చిదంబరయ్య దంపతులకు సంతానమైన రాజేశ్వరి, దిలీప్‌కుమార్, లను మగ్గం వేసుకుంటూ కుటుంబ పోషణ చేసుకుంటూ ఉండేవారు. కూతురు రాజేశ్వరి (21) శ్రీ సత్యసాయి జిల్లా బ్రహ్మణ పల్లి వద్ద ఉన్న సాంస్కృతి ఇంజినీరింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం విద్యాభ్యాసం కొనసాగిస్తూ ఉంది. ఈ క్రమంలో అప్పుడప్పుడు ఉన్న ఫలంగా భరించలేని కడుపునొప్పి వస్తు ఉ ండేది, పలుమార్లు తన తండ్రి చిదంబరయ్య ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించేవారు ఎన్నిసార్లు చూపించిన కడుపునొప్పి తగ్గకపోవడంతో శనివారం రాత్రి తల్లిదండ్రులు ఒక రూమ్‌లో రాజేశ్వరి ఒక రూమ్‌లో పడుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున కడుపునొప్పి రావడంతో భరించలేక తన రూమ్‌లో ఉన్న ఇనుప రాడ్‌కు చీర ద్వారా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఉదయాన్నే ఉరి వేసుకుని వేలాడుతూ ఉన్న కూతురి గమనించిన తండ్రి గట్టిగా కేకలు వేసి తన కొడుకు దిలీప్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ లోపే రాజేశ్వరి మరణించినట్లు తెలిపారు. పట్టణ టూ టౌన్ పోలీసులుకు రాజేశ్వరి తండ్రి నా కూతురి మరణానికి ఎలాంటి కారణాలు కాని ఎవరిపైనా అనుమానాలు కానీ లేవని స్పష్టంగా ఫజర్యాదులో పోలీసులకు తెలియజేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

జిల్లాలో పోలీసుల విస్తృత తనిఖీలు

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

పుట్టపర్తి రూరల్ మార్చి31 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో ఆదివారం జిల్లా వ్యాప్తంగ పోలీసులు ముమ్మరంగా తనిఖీలను జిల్లా ఎస్పి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్వహించారు.జిల్లాలో మోహరించిన కేంద్ర సాయుధ బలగాలతో పాటు స్థానిక పోలీసులతో అన్ని మండల కేంద్రాలలో వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు.రహదారులు,బార్డర్ చెక్‌పోస్తు మార్గాలలో, ప్రధాన కూడల్లలో వెళ్తున్న లారీలు,బుస్సులు,కార్లు, ఆటొలు,ద్విచక్ర వాహనాలను ఏ వాహనాన్ని వదలకుండా తనిఖీ చేస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా ఏ ఆధారాలు లేకుండా తరలించే నగలు,నగదు,ఇతరత్రా సొత్తులపై నిఘా వేశారు.ఎన్నికల నిబంధనల మేరకు 50వేలు మించి నగదు తీసుకెళ్లరాదని సూచించారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

ప్రార్థనలలో పాల్గొన క్రిస్టియన్‌లు చర్చిలో సందేశం ఇస్తున్న ఫాస్టర్లు

బత్తలపల్లి, మార్చి 31 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాలలో ఈస్టర్ పండుగను క్రిస్టియన్‌లు చర్చిలలో ఘణంగా నిర్వహించారు. ఆదివారం ఈస్టర్‌ను పురష్కరించుకుని ఉదయం నుండే చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యేసు క్రీస్తును స్తుతిస్తూ పాటలు పాడారు. ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్‌లు మాట్లాడుతూ యేసుక్రీస్తు శిలువ వేయబడిన మూడవ రోజున తిరిగి పునరుద్దానం కావడంతో సంబరాలు చేసుకున్న దానికి గుర్తుగా ఈస్టర్ వేడుకలు చేసుకుంటున్నట్లు తెలిపారు. పండుగను పురష్కరంచుకుని అన్ని చర్చిలలో విందును ఏర్పాటు చేశారు.

నేను ఎమ్మెల్యే అయితే బెంగుళూరు స్పందన నిర్వహిస్తా

అగళి, మార్చి 31 ప్రభాతవార్త

ఆదివారం బెంగుళూరు నగరంలో వైఎస్ఆర్‌సిపి నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. అల్కూరు కాంతరాజు, కోడిపల్లి కామరాజు ఆధ్వర్యంలో ఈ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మడకశిర వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప హాజరయ్యారు. ఉపాధి కోసం సరిహద్దుప్రాంతాల నుంచి ఎక్కువ మంది బెంగుళూరుకు వచ్చారు. వారి కోసం ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మ ఆట్లాడుతూ.. కేవలం సత్యసాయి జిల్లాలోనో, మడకశిర మండలంలోనో.. స్పందన కార్యక్రమం నిర్వహించడం గప్పో కాదని, నేను ఎమ్మెల్యే అయితే ప్రతి నెలా బెంగుళూరులో స్పందన కార్యక్రమం నిర్వ హించి ప్రజల సమస్యలను ఉపాధి కోసం వచ్చిన వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తానని తెలిపారు. హంద్రీనీవా నీళ్లలను నియోజకవర్గంలోని చెరువులకు నింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నర్సయ్యగౌడ్, అబ్జర్వర్ గోకుల అశోక్, మాజీ ఎమ్మెల్యే వైటి.ప్రభాకర్‌రెడ్డి, వక్కలిగి కార్పోరేషన్ చైర్మన్ నళినిరంగేగౌడ్, జడ్పిటిసి అనంతరాజు, ఐదు మండలాల కన్వీనర్లు, నాయకులు హాజరయ్యారు.

బటన్ నొక్కి నెలరోజులైనా జమా కాని జెవిడి నిధులు

తాడిమర్రి, మార్చి 31 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తున్న జెవిడి నిధులు నెలరోజులైనా జమా కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జగనన్న విద్యా దీవెన కింద సంవత్సరానికి నాలుగు సార్లు విద్యా దీవెన డబ్బులు తల్లుల ఖాతాలకు జమా చేసేవి.కానీ గత నెల రోజుల క్రితం బటన్ నొక్కినా ఇంత వరకు నిధులు జమా కాకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు డబ్బులు చెల్లించాలంటూ విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయి. అలాగే వసతి దీవెన 20వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కేవలం ఒకసారి మాత్రమే 10వేలు ఇచ్చి 20వేలు ఇస్తున్నట్లు పత్రికల్లో ప్రకటనలు ఇస్తున్నారన్నారు. జెవిడి నిధులు రాకపోవడంతో ఆర్థిక స్తోమత లేని విద్యార్థుల తల్లిదండ్రులు బయట వడ్డీలకు తీసుకొచ్చి ప్రైవేట్ కాలేజీలకు చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు. జగనన్న విద్యాదీవెన మూడు సంవత్సరాలు చెల్లించి చివరి సంవత్సరంలో సకాలంలో ఇవ్వకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు పెట్టే ఇబ్బందులను భరించలేక పోతున్నామంటున్నారు. ముఖ్య మంత్రి ఇప్పటికైనా స్పందించి నెల రో జుల క్రితం బటన్ నొక్కిన ఖాతాలకు డబ్బులు జమా అయ్యేలాచూడాలని వారు వేడుకుంటున్నారు. ఎన్నికల పుణ్య మా అని తమకు రావాల్సిన మొత్తాలు నిలిచిపోవడం సరికాదన్నారు. ఎలక్షన్ కమిషన్ కూడా పాత స్కీమ్‌లకు ఎలక్షన్ కోడ్ అడ్డుచెప్పడం సరికాదన్నారు.

టికెట్ రాలేదనే ఉమా పార్టీ మారాడు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 31 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నమ్మి టికెట్ ఇస్తే నిలబెట్టుకోలేక పార్టీ వర్గాలను కలుపుకోలేక పోయారని ఉమామహేశ్వనాయుడుపై స్పందించారు. పార్టీ నమ్మి బాధ్యతలు అప్పజెబితే ఇలా పార్టీ వదిలి వెళ్లడం అహంకారంతో ఉండడం సమంజసం కాదన్నారు. ఉమా పార్టీ మార్పుపై మరోసారి పూర్తిగా మాట్లాడుతా అని అన్నారు. మొదట అభివృద్ధిపై మాత్రమే ఆలోచిస్తాను అని మున్సిపాలిటీ అభివృద్ధికి తనవంతుగా కృషజ చేస్తానన్నారు. మున్సిపాలిటీ అందరిని కలుపుకొని అందరి సలహాలతో ముందుకు వెళ్తా అన్నారు. పార్టీలో చేరిన వారిపై కావాలని భయభ్రాంతులకు గురి చేస్తారని వారందరికీ అండగా ఉంటామన్నారు. మున్సిపాలిటీలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనుమతి తీసుకుని వారు ప్లాట్లు వేసుకోవచ్చు అన్నారు. నేను లంచం అనే పదానికి తావు లేకుండా చేస్తా అన్నారు. వైసీపీ మాదిరి డబ్బులు వసూలు చేయమని నిజాయితీగా పని చేస్తా అన్నారు. కావున సైకిల్ గుర్తుకు మీ ఓ టు వేయాలని అభ్యర్థి:చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి నాయకునినోట బీటేపి మాట ఎన్నికల్లో ఓట్లకోసమేనా....?

భైరవానితిప్ప ప్రాజెక్ట్

బ్రహ్మసముద్రం మార్చి 31 ప్రభాతవార్త,

మండంలోని భైరవానితిప్ప ప్రాజెక్ట్ నీటిసామర్థ్యం 2టీయంసీలుకాగ రెండు ప్రదానకాలువద్వారా మండంలోని పోలేపల్లినుండి బుడిమేపల్లి గ్రామం వరకు వందల ఎకరాలకు సాగునీరు అందుతుంది ఎడమ కాలువద్వారా గుమ్మగట్ట మండంలో సాగునీరు అందుతుంది కర్నాటకాలో వర్షాలు ఎక్కువగాకురిస్తేనే బీటీపాకి నీరుఅందుతుంది 2022లో అధికవర్షాలకు బీటీపి నిండుకుండగామారి సుమారు 4 నేలలు వేదావతి నదికి నీరువదిలారు నీరుపుష్కలంగా వున్నందున రైతులకు రెండు సంవత్సరాలు బోర్లలో నీటికి ఇబ్బందిలేకుండా సాగిన రైతులకు 2023,24 సంవత్సరంలో వర్షాలులేక బీటీపిలో నీరుతగినంత లేనందున రైతులు వేసిన బోర్లలో భూగర్భజలాలు అడుగంటాయి.అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2019 ఎన్నికలకు 6నెలలు సమయంవున్నప్పుడు హంద్రినివా జలాలను గ్రావిటీద్వారా కళా ్యణదుర్గం నియోజక వర్గాంలోని 114 చెరువులతోపాటు భైరవానితిప్ప ప్రాజెక్టుకు సాగునీరు అందించాలన్న ఉద్దేశంతో డీపిఆర్‌సర్వేచేయించి 900 కోట్లతో గరుడాపురంవద్ద శంకుస్థాపన చేసిన చంద్రబాబునాయుడు రైతులకు పరిహారం అందించకుండా పనులను వేగంగా మెదలుపెట్టి 30శాతం పనులను పూర్తిచేసిన అప్పటి ప్రభుత్వం 2019 ఎన్నికల్లో అధికారంలోకివచ్చిన ప్రభుత్వం కళ్యాణదుర్గం ఎంయల్ఎ ఉషాశ్రీచరణ్ ప్రతిసభలోను కళ్యాణదుర్గంలోని 114 చెరువులకు,బీటీపికి సాగునీరు అందించి 2024 ఎన్నికల్లో ఓటుఅడగడానికి వస్తానని చెప్పిన యంయల్ఎ ఉషాశ్రీచరణ్ బీటీపి ప్రాజెక్టుకు భూములు కోల్పోయిన రైతులకు అరకోరగా పరిహారం అందించి బీటీపి పనులు మెదలు పెట్టకుండా కాలయాపన చేసారు.2024 ఎన్నికల కోడ్‌వచ్చిన తరువాత ప్రతినాయకునినోట బీటీపి మాట వినపడుతుంటే ఎన్నికల్లో గెలిచేందుకే బీటీపిని వాడుకోంటున్నారుకాని రైతుల కష్టాలు తీర్చగల నాయకులు ఎవరు అన్న సందిగ్ధంలో రైతులు సతమతమౌతున్నారు 4సంవత్సరాల 8నెలలు గుర్తుకురాని బీటీపి,114చెరువులకు సాగునీరు ఇప్పుడు ప్రతినాయకుడు బీటీపికి సాటునీరు అందిస్తామని చిలకపలుకుతూ రైతులను,ప్రజలను ఓట్లకోసం వాడుకుంటున్నారన్న విమర్శలు రైతులనుండి,ప్రజలనుండి వినిపిస్తున్నాయి.5 సంవత్సరాలకు ఒకపనిచేసి వదిలేస్తూ ఎన్నికలు సమీపిస్తుండటంలో ప్రతిఒక్కరి నోట బీటీపి మాట వినిపించడంపై ప్రజల్లో విమర్శలకు దారితీస్తున్నాయి ఇప్పటికై చెప్పినమాట ప్రకారం వచ్చే 5 సంవత్సరాలలో కళ్యాణదుర్గంలోని 114 చెరువులు,భైరవానితిప్ప ప్రాజెక్టుకు సాగునీరు అందిస్తారా గెలిచాక 2029 ఎన్నికలకు బీటీపిని వాడుకుంటారా వేచిచూడాలని ప్రజల్లో విమర్శలు వినిపిస్తున్నాయి.

గెలుపే లక్ష్యంగా కూటమికి పని చేద్దాం

- పార్టీ శ్రేణులకు పరిటాల శ్రీరామ్ సూచన

పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం రూరల్, మార్చి 31 ప్రభాతవార్త

ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకూటమి అభ్యర్థిగా సత్యకుమార్‌ను ప్రకటించిన నేపథ్యంలో పరిటాల శ్రీరామ్ తెలుగుదేశం పార్టీ నాయకులతో ముదిగుబ్బ మండలంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఇన్ని రోజులు గ్రామాలకు వెళ్లి ఎంతో కష్టపడి మనం పని చేశామని శ్రీరామ్ గుర్తు చేస్తూ.. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ జెండా పట్టుకోవాలంటే భయపడే పరిస్థితి నుంచి దాదాపు గెలుపు అంచుల వరకు వచ్చామని, కానీ కొన్ని అనుకోని పరిస్థితుల్లో టికెట్ బిజెపికి పోయిందన్నారు. ఇది నాతోపాటు నాయకులు, కార్యకర్తలకు కూడా చాలా బాధ కలిగించిందన్నారు. అయినప్పటికీ మనం మాట ఇచ్చి సత్యకుమార్‌ను ఇక్కడికి తీసుకొచ్చామని, ఇప్పుడు ఆయన్ని గెలిపించాల్సిన బాధ్యత కూడా మనదేనని శ్రీరామ్ అన్నారు. కేవలం సింబల్ మాత్రమే మారిందని మనం గతంలో ఇచ్చిన హామీలు, భరోసాలు అన్ని అలాగే ఉన్నాయన్నారు. ఏ ఒక్కరి విషయంలో మాట తప్పే ప్రసక్తే లేదని అన్నారు. ధర్మవరం చరిత్రలో మొట్టమొదటి సారి ఒక బిసి అభ్యర్థి ఎన్నికల బరిలో నిలబడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో ఉన్న బిసిలంతా సత్యకుమార్‌కు మద్దతు తెలపాలన్నారు. మీకు ఏదైనా సమస్య వస్తే అది శ్రీరామ్‌ని దాటి రావాలన్నారు. ఇప్పటికే ధర్మవరం పేరు ఢిల్లీ వీధుల్లో వినిపించిందని, ఇక సత్యకుమార్ గెలిస్తే ధర్మవరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట ఇస్తే అది నిలబెట్టుకుంటారనే అభిప్రాయం, ఢిల్లీ వీధుల్లో ఉంటుందని శ్రీరామ్ అన్నారు.

పరిటాల కుటుంబానికి తగిన బుద్ధి చెప్పాలి

-ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల్లో పోటీ చేయాలి

- గోనుగుంట్లకు కార్యకర్తల సూచన

మాట్లాడుతున్న కార్యకర్తలు

ధర్మవరం టౌన్, మార్చి 31 ప్రభాతవార్త

ధర్మవరంలో వెన్నుపోటు రాజకీయాలు నడుపుతున్న పరిటాల కుటుంబానికి తగిన బుద్ధిచెప్పాలని కార్యకర్తలు, అభిమానులు, అనుచరులు కోరారు. ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తమ సత్తా చూపాలని వారు సూచించారు. ధర్మవరం సీటు దక్కని గోనుగుంట్ల సూర్యనారాయణ తమ అనుచరులతో ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. తమ రాజకీయ భవిష్యత్తు కార్యాచరణ కోసం సూచనలు, సలహాలు ఇవ్వాలని గోనుగుంట్ల కోరారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో కార్యకర్తలు, అనుయాయులు పోటీపడి మాట్లాడారు. గోనుగుంట్ల సూర్యనారాయణ కోసమే ధర్మవరంను బిజెపికి కేటాయించారని, అయితే చివరి వరకూ గోనుగుంట్లే బిజెపి అభ్యర్థి అంటూ నియోజకవర్గ ప్రజలు భావించారన్నారు. కాగా అనూహ్యంగా అభ్యర్థిని మార్చడం

రాష్ట్రాన్ని రాతి యుగం నుంచి స్వర్ణ యుగం వైపు నడిపించే సారథి చంద్రబాబు

- టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మార్చి 31 ప్రభాతవార్త

ప్రజలను రాతియుగం నుంచి స్వర్ణ యుగం వైపు నడిపించే డ్రైవర్‌ని తాను అని శ్రీ కాళహస్తిలో నిర్వహించిన ప్రజా గళంలో చంద్రబాబు అన్నారని టిడిపి, జనసేన, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ అన్నారు. ఆదివారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. అనుభవం ఉన్న బాధ్యత ఉన్న నేతగా మన కోసం చంద్రబాబునాయుడు చేసే పోరాటంలో మనం అండగా నిలవాలని తాను డ్రైవర్ అయి రా ష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపి స్తారన్నారు. జగన్ అసమర్థ, అవినీతి పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచి పోయిందన్నారు. అన్ని రాష్ట్రాలు జెడ్ స్పీడుతో దూసుకుపోతుంటే మన రాష్ట్రం వెనుకబడి పోయింది. జగన్‌రెడ్డి రివర్స్ పాలనతో ప్రజల జీవితాలో రివర్స్ అయ్యాయని, మనందరి కోసం దార్శనికుడు చంద్రబాబునాయుడు ఉన్నారన్నారు. యువతకు భవితకు బాబు హామీ ఇస్తున్నారు, యువత భవిత మన బాబు బాధ్యత, యువత చంద్రబాబునాయుడుతో కలిసి రావాలి, వారి భవిష్యత్తు ప్రయాణాన్ని తెలుగుదేశం పార్టీ చూసుకుంటుంది. మనకు సుల భమైన, సౌకర్యవంతమైన ప్రయాణా నికి బాబునే డ్రైవర్. మహిళలు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణమే కాదు మీ జీవన ప్రయా ణంలో, మీ చంద్రన్నే మీకు డ్రైవర్ అని ఆమె పేర్కొన్నారు. మిమ్మల్ని భద్రంగా, క్షేమంగా సాధికారత వైపు శరవేగంగా తీసుకుపోయే బాధ్యత చంద్ర బాబు నాయుడుది, రాష్ట్ర ప్రజలకు హామీ ఇస్తున్నా రాష్ట్ర భవిష్యత్తు ప్రయాణానికి అనుభవమున్న డ్రైవర్ గా మారి అభివృద్ధి వైపు మిమ్మల్ని తీసుకెళ్తానని మాట ఇస్తున్న చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ

ఒక అపద్ధాన్ని వందసార్లు చెబితే నిజమైపోదు

- వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు

శింగనమల, మార్చి 31 ప్రభాతవార్త

ఒక అపద్ధాన్ని వందసార్లు చెబితే అది నిజం అవుతుందనే పాత రోత పద్ధతి నుంచి టిడిపి వారు బయటపడితే మంచిదని వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. బండారు శ్రావణిశ్రీని ఒకే మాట అడుగుతున్నాను.. చంద్రబాబు సరైన రీతిలో మాట్లాడి ఉంటే ఈ రోజు ఇంత సమస్య ఎందుకు అవుతుంది, ఏ సోషియల్ మీడియా చూసినా, ఏ టీవీ చూసినా, ఏ పేపర్ చూసినా, ఎందుకు నాకు మద్దతు ఇస్తున్నారో, ఈ సోషల్ మీడియా కాలం ఎగతాలి చేసింది చంద్రబాబు, మళ్లీ మీరు జగన్‌మోహన్‌రెడ్డిని అనడం గమనార్హం. అలాగే ఆలూరు సాంబశివారెడ్డి విషయంలో కూడా అనవసరైన అర్థం పర్థం లేని ఆరోపణలు చేయకండి, ఇప్పటికే ఒక తప్పు చేసి ప్రజల్లో పలుచనయ్యారు. ఓటమి భయంతో ఇలా చేస్తున్నామని శ్రావణిశ్రీ చెప్పారు. మీరు చాలా భ్రమలో ఉన్నారు. మొన్న చంద్రబాబు మీ కోసం ప్రచారానికి వచ్చి నాకోసం వంద రెట్లు ప్రచారంచేసి వెళ్లారు. నేను గెలవాలని నియోజకవర్గ ప్రజలే కోరుకుంటున్నారు. ఈ రోజు రాష్ట్రంలో ప్రతి పేదవారు, ప్రతి దళితుడు, ప్రతి డ్రైవర్ బలంగా కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఎస్సీల్లో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని అన్న చంద్రబాబును మీరు వెనకేసుకొస్తున్నారన్నారు. నా ఎస్సీ, ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలు అని అణగారిన వర్గాలను అగ్రస్థానానికి తీసుకెళ్లిన ఘనత జగన్‌కు దక్కుతుందన్నారు. అంబేద్కర్ ఆశయాలను నిజంగా ముందుకు తీసుకెళ్తోంది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మళ్లీ చెబుతున్నాను మీరు ఎగతాలి చేసిన టిప్పర్ డ్రైవరే ప్రజలందరి ఆశీర్వాదంతో రేపు అసెంబ్లీలోకి అడుగు పెట్టబోతున్నారు. ఇదేదో నేను గర్వంగా చె ప్పడం లేదు, జనం జగన్‌వైపు ఉన్నారు, ఈ టిప్పర్ డ్రైవర్‌వైపు ఉన్నారు. వారి ఆశీస్సులే మా బలం అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు

సామాన్యుడిని ఆశీర్వదించండి - వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు

శింగనమల, మార్చి 31 ప్రభాతవార్త

నిరుపేద కుటుంబంనుంచి వచ్చిన సామాన్య పార్టీ కార్యకర్తగా ఉ న్న తనకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా పెద్ద బాధ్యత అప్పగించారని, తనను తప్పక గెలిపించారని, నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు ప్రజలను కోరారు. ఆయన ఆదివారం నియో జకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలంలోని ముకుందాపురం ఎర్రగుంట్ల, కెకె తాండ, కొట్టాలపల్లి, కామలాపురం గ్రామాల్లో మన ఊరికి మన వీర కార్యక్రమంలోభాగంగా వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, అనంతపురం ఎంపి అభ్యర్థి శంకర్‌నారాయణ, రాష్ట్ర ప్రభు త్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్నో బిళేసు, మాజీ ఎడిసిసి బ్యాంకు చైర్మన్‌పామిడి వీరాంజినేయులుతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని పార్టీ శ్రేణులు సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాల లబ్దిని వివరించారు. నిరుపేదను దీవించి భారీ మెజార్టీతో గెలిపించాలని కరపత్రాల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం.వీరాంజి నేయులు మాట్లా డుతూ.. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వాలెంటరీ వ్యవస్థతో మన రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షే మ పథకాలు అందించి అగ్రగామిగా అభివృద్ధి పథంలో రా ష్ట్రం దూసు కుపోతోందన్నారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయం వల్ల అవ్వా తాతలు, వికలాంగులు, పింఛన్ తీసుకునేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, చంద్రబాబు నాయు డు ఓటమి భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ కనంపల్లి నరేందర్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహిళకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎం.వీరాంజినేయులు

సహజ వ్యవసాయ పద్ధతుల పరిశీలనకు విదేశీ విద్యార్థులు

-ఎఎఫ్ ఎకాలజీ యాప్‌ప్రారంభం

అనంతపురం, మార్చి 31 ప్రభాతవార్త బ్యూరో

సహజ వ్యవసాయ పద్ధతులను తెలుసుకునేందుకు లండన్ కింగ్స్ కాలేజీ పూర్వ విద్యార్థులు ఆదివారం రోజు అనంతపురం జిల్లాకు విచ్చేశారు. ఎఎఫ్ ఎకాలజీ వారి ఆధ్వర్యంలో రాప్తాడు మండలంలోని రామినేపల్లి గ్రామంలో పర్యటించారు. సమాజానికి తిరిగివ్వాలి అన్న లక్ష్యంతో ఈ విద్యార్థులు ఇక్కడికి వచ్చి సహజ వ్యవసాయపద్ధతులను తెలుసుకునే ప్రయత్నం చేశా రు. ఈ సందర్భంగా రామినేపల్లి గ్రామానికి చెందిన రైతు మందా ఆం జినే యులు, కృష్ణమ్మలు ఘన జీవామృతం తయారీ విధానాన్ని చేసి చూపి ం చారు. దీన్ని మొక్కలు ఏ రకంగా వినియోగించాలన్నది చూసి చూపిం చారు.

సహజ వ్యవసాయ పద్ధతుల యాప్ ఆవిష్కరణ : సహజ వ్యవసాయ పద్ధతులను తెలియజేసే విధంగా రూపొందించిన యాప్‌ను ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టరు వైవి.మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఎఎఫ్ ఎకాలజీ కేంద్రంలో దీన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హరి సాయి మీనా ఆకాశ్ పొడ్డర్, తేజ త్ర ఇబువన్, జాకీర్ హుస్సేన్, హర్ష, అఖిల్ రవి, మీడియా కోఆర్డినేటర్ రమేష్ సుసర్ల పాల్గొన్నారు.

లండన్ కింగ్స్ విద్యార్థులు సర్టిఫికెట్లు చూపుతున్న దృశ్యం

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే ఆ డ్రైవర్‌గా చంద్రబాబు మాత్రమే సరైన వ్యక్తి

- పించన్ల సొమ్మును సొంత కాంట్రాక్టర్లకు ఊడ్చి పెట్టారు - మాజీ మంత్రి పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, మార్చి 31 ప్రభాతవార్త

రాష్ట్రం చాలా అధ్వాన పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించాల్సిన డ్రైవర్ మనకు కావాలని ఆ డ్రైవర్ చంద్రబాబు మాత్రమేనని మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నేకొత్తపల్లి మండలం గంగినేపల్లి గ్రామంలో ఆమె మాట్లా డుతూ.. అనుభవం బాధ్యత ఉన్న నేతగా మన కోసం చంద్రబాబు నాయుడు చేసే పోరాటంలో ప్రజలందరూ అండగా నిలవాలన్నారు. తాను డ్రైవర్ అయ్యిరాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తారన్నారు. జగన్ అసమర్థ అవినీతి పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందని, అన్ని రాష్ట్రాలు జట్ స్పీడ్‌తో అభివృద్ధి వైపు దూసుకుపోతుంటే మన రాష్ట్రం వెనుకబడి పోయిం దన్నారు. వాలెంటీర్లను ప్రజా సేవా కార్యక్రమాలకు కాకుండా, వారిని వైకాపా కార్యక్రమాలకు వాడుకుంటూ దుర్వినియోగం చేశారని, వాలెంటీర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించే విధంగా చేసి వందల మందిని సస్పెన్షన్లకు, వారిపై క్రిమినల్ కేసుల నమోద ుకు జగన్‌రెడ్డి కారకుడ య్యాడన్నారు. వైసీపీ కార్యక్ర మాల్లో పాల్గొనకుండా ప్రజాసేవ మాత్రమే చేసే వాలెంటీర్లను రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి స్తుందని పరిటాల సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసే న పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

నేడు వైఎస్ జగన్ బస్సు యాత్ర షెడ్యూల్ ఇదే

అనంతపురం, మార్చి 31 ప్రభాతవార్త బ్యూరో

మేము సిద్ధం పేరుతో వైసిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న బస్సు యాత్ర సోమవారం రోజు ధర్మవరం, కదిరి నియోజకవర్గాల్లో కొనసాగింది. ఈస్టర్ పండుగను పురస్కరించుకుని ఆది వారం బస్సు యాత్ర పూర్తిగా బ్రేక్ ఇచ్చి టెంట్‌లోనే గడిపినట్లు సమా చారం. ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ఆదివా రం రోజు కలవకుండా ఇదిలా ఉండగా బస్సు యాత్ర ఐదవ రోజు సోమ వా రం చేపట్టే షెడ్యూల్ ఇలా ఉందని వైసీపీ ముఖ్యులు చెబుతున్నారు. షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి. వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రను ధర్మవరం నియోజకవర్గం బత్తల పల్లి మండలం సంజీవపురం గ్రామం వద్ద ఆదివారం రాత్రి బస చేసిన ప్రాం తం నుంచి ఉదయం 9 గంటలకు బయల్దేరుతారు. బత్తలపల్లి, రామా పు రం, కట్టకిందపల్లి, రాళ్ల అనంతపురం, ముదిగుబ్బ, ఎన్ఎస్‌పి కొట్టాల, మా లకవేముల మీదుగా పట్నం చేరుకుంటారు. పట్నం నడింపల్లి, కాల సము ద్రం, ఎర్రదొడ్డి మీదుగా కుట్రగుల్ల చేరుకుని మధ్యాహ్నం భోజన విరా మం తీసుకుంటారు. భోజన విరామం అనంతరం బయల్దేరి కదిరి పట్టణం చేరు కుని పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో మైనార్టీ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొంటారు. అనంతరం మో టుకుపల్లె మీదుగా జోగన్నపేట, ఎస్.ములకలపల్లె, మీదుగా తనకల్లు మండలంలోని చీకటిమానిపల్లెలో రాత్రి బసకు చేరుకుంటారు అని వైసీపీ ము ఖ్యులు చెబుతున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రను విజయ వంతం చేసేందుకు ధర్మవరం, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, కదిరి వైసీపీ అభ్యర్థి గఫూర్, హిందూపురం, లోక్‌సభ టిడిపి అభ్యర్థి బోయ శాం తమ్మ, ధర్మవరం, కదిరి ప్రాంత ఇతర వైసీపీ నేతలు, కార్యకర్తలు సన్నా హాలు చేస్తున్నారు.

ముఖ్యమంత్రి సోమవారం పర్యటించనున్న మ్యాప్

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

ఘనంగా పచ్‌పన్ ప్లే స్కూల్ వార్షక వేడుకలు

అనంతపురం, మార్చి 31 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రామ్‌గనర్‌లోని బచ్‌పన్ ప్లే స్కూల్ వార్షిక వేడుకలు నీలం రాజశేఖ ర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మూడే సందీప్, కార్డియాలజిస్ట్, డాక్టర్.హేమలత, పిడియాట్రిషియన్, జిజి వాచ్ హెచ్‌ఓడి, డా.సునీత విచ్చేశారు. వారు ఈసందర్భంగా చిన్నారులకు పలు స్పూ ర్తినిచ్చే సమాచారాన్ని అందించారు. స్టేట్ మైనార్టీ చైర్మన్, బచ్‌పన్ ఎ ప్లే స్కూల్, శ్రీ సాయి అకాడమిక్ హైట్స్ స్కూల్ చైర్మన్ షాలి దాదా గాంధీ, ప్రిన్సిపాల్ లక్ష్మి సరితరెడ్డి చేతుల మీదుగా యుకెజి గ్రాడ్యు యేషన్ నిర్వహించి చిన్నారులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు, సాహసోపేతమైన తైక్వాడా విద్య ప్రదర్శన, టీచర్స్ సందేశాత్మక నాటిక విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లల ప్రదర్శనలను ఎంతో ఉత్సాహంగా చూసి ఆనందించారు. బచ్‌పన్ స్కూల్ మేనేజ్‌మెంట్ పట్ల హర్షం వ్యక్తం చేశారు.

చిన్నారులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

స్కూల్ ప్రతినిధులతో చిన్నారులు

ప్రకాష్‌రెడ్డి నీది సంస్కారం లేని చదువు

- ఏ గ్రామంలో చూసినా అమాయకులపై అక్రమకేసులు పెట్టించావు - ఏరోజైనా ప్రజా సమస్యల గురించి పట్టించు కున్నావా..- ఎన్నికల్లో మీకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు - ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, మార్చి 31 ప్రభాతవార్త

ఎమ్మెల్యేప్రకాష్‌రెడ్డి తానే దో గొప్ప చదువులు చదివినట్టుగా చెప్పుకుం టున్నారు కానీ.. ఆయనది సంస్కారం లేని చదువు అనిమాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో భాగగా ఆదివారం చెన్నేకొత్తపల్లి మండలం బ్రాహ్మణపల్లి, ఎర్రోనిపల్లి, గంగినేపల్లి, వెల్దుర్తి, బసంపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఆ గ్రామాలలో ప్రజలు పరిటాల సునీతకు అన్ని చోట్ల ఘన స్వాగతం పలికారు. కొన్ని చోట్ల పూల వర్షం కురిపిస్తూ హారతులు పట్టారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నది స్థానిక నాయకులు, సునీత దృష్టికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చదువు ఉండి సంస్కారం లేని వ్యక్తి అని విమర్శించారు. ఎన్నికల ముందు పేద అరుపులు అరిచి.. సానుభూతి మాటలతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని కానీ ఆ తర్వాత మీ అసలు స్వరూపం చూపించావని అన్నారు. ఈ ఐదేళ్లలో ఈ రో జు వరకు గ్రామాల్లో సమస్యల గురించి పట్టించుకోకుండా ప్రజలను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేశావని విమర్శించారు. జగన్ బస్సు యాత్రకు స్వాగతం పలికావో చూసుకోవాలని, కేవలం 2వందల మందితో స్వాగతం పలికి ఒక పది సెకండ్ల వీడియోని పదేపదే చూపిస్తూ వేల సంఖ్యలో వచ్చినట్టు మీడియాలో డబ్బా కొట్టుకుటున్నావని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత దృశ్యాలు

ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేసి నీటి సమస్య పరిష్కరిస్తాం

- తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ

పుట్లూరు, మార్చి 31 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేసి నీటి సమస్య పరిష్కరిస్తామని శింగనమల నియోజకవర్గం తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. ఆదివారం మండలం లోని తిమ్మాపురం గ్రామంలో బండారు శ్రావణిశ్రీతో పాటు ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డిలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తిమ్మాపురం గ్రామంలో నీటి సౌకర్యం లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నోమార్లు ఎంతో మందికి విన్నవించినా నీటి సమస్య పరిష్కారం చేయలేదన్నారు. టిడిపి నాయకు లతో కలిసి ఇంటింటికి వెళ్లినప్పుడు నీటి కొరతతో చాలా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు, మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర భంగా ప్రజల సమస్యలపై బండారు శ్రావణిశ్రీ స్పందిస్తూ వైసిపి ప్రభుత్వం ఇసుకను అక్రమ రవాణా చేసి వేల కోట్ల రూపాయలు ఆదాయంగా మలుచుకున్నారే తప్పా భూగర్భజలాలు ఇంకిపోతున్నా పట్టించుకోలేదన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే గ్రామాలోనఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేసి నీటి సమస్య పరిష్కరిస్తామని ఆమె గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కులశేఖర్‌రెడ్డి, సత్యంరెడ్డి, రంగయ్య, గోవర్ధన్‌రాజు, బాలరం గయ్య, సుదర్శన్‌నాయుడు, ప్రసాద్, శ్రీనివాసులనాయుడు, బ్రహ్మయ్య, మండల సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, మండల మాజీ అధ్య క్షులు, సర్పంచులు, మాజీ సర్పం చులు, ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, కన్వీనర్ యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

టిడిపి నాయకులతో బండారు శ్రావణిశ్రీ

ఓటు అభ్యర్థిస్తున్న శ్రావణిశ్రీ

జె.సి అశ్మిత్‌రెడ్డి ఇంటింటా ప్రచారం

తాడిపత్రిఅర్బన్, మార్చి 31 ప్రభాతవార్త

పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదివారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షులు ఆంజనేయులు, రూరల్ అధ్యక్షులు రాం బాబు, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్‌యాదవ్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు వాణి, ఎస్సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మండల శివ, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బాలకంబగిరి, ఒబిసి మోర్చా జిల్లా నాయకులు చెన్న రంగనాయకులు, పట్టణ అధ్యక్షులు పొట్టెటి నాగరాజు, భద్రయ్య, రాజారెడ్డి, అమర్‌నాథ్, సురేష్, ఓబులేసు, ఆంజనేయస్వామి, కె.ఓబులేసు, జనసేన సమన్వయకర్త కదిరి శ్రీకాంత్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

. జె.సి అశ్మిత్‌రెడ్డిని సన్మానించిన దృశ్యం

వృద్ధురాలితో మాట్లాడుతున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

అంకె నరేష్ టిడిపి నుంచి వైసిపిలో చేరిక

అంకె నరేష్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి.

ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని సన్మాని స్తున్న అంకె నరేష్,ఆలమూరు నాయకులు.

అనంతపురం రూరల్, మార్చి31ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఆలవ ూరు గ్రామానికి చెందిన అంకె నరేష్ టిడిపి నుంచి వైసిపిలోకి చేరారు. శనివారం సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో అంకె నరేష్ వైసిపి లోకి రావడంతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వాని ంచారు.ఆదివారం అంకె నరేష్‌తో పాటు ఆలమూరు గ్రామ వైసిపి నాయకులు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని సన్మానించారు.

ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి) ఉత్తర కుమార్‌రెడ్డి తల్లులను సైతం మో సం చేసి 13500 కుదించారని విమర్శించారు. వైసీపీ అధికారంలోకి వస్తే చార్జీలను పెంచమన్న జగన్ నేడు 9 సార్లు విద్యుత్‌చార్జీలు పెంచి రూ.64వేల కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. తండ్రి ఉచిత విద్యుత్ ఇస్తామని మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి హామీని అమలు చేశారు కానీ ఆయన తనయుడు మరో రెండు అడుగులు ముందుకు వేసి రైతులకు వ్యవసాయ మ ఓటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించి రైతులను నట్టేట ముంచారని విమర్శించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తే జగన్‌మోహన్‌రెడ్డి మట్టి, ఇసుక ఖనిజ సంపదను దోచేస్తూ వేల కోట్లుసం పాదించారని ఆరోపించారు. నేడు సమాజంలో సామాన్యులకు ఇసుక, మట్టి దొరకనిపరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఇసుక గుత్తేదారులతో పక్క రాష్ట్రాలకు పంపుతూ దోపిడికి పాల్పడుతున్నారన్నారు. నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలలతో చెలగాటం ఆడుతున్నారని, బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి కేంద్రానికి ఫజర్యాదు చేస్తే కేంద్ర ప్రభుత్వం స్పందించి నాసిరకం మ ద్యంపై అధ్యాయయనం చేయాలని సూచించడంతో ఫోరెన్సిక్ ల్యాబ్‌లో దర్యాప్తులో నాసిరకం ఉన్నట్లు తేట తెల్లమైందన్నారు. రాష్ట్రంలో 10 ఎ కరాలు భూమి కలిగిన రైతులకు సంక్షేమ పథకాలు అం దని పరిస్థితి నెలకొందని, ఏమైనాజగన్ దృష్టిలో భూ స్వాములు కోటీశ్వరులు అంటు నిలదీశారు. 10 ఎకరాలు లోపు ఉన్న వారికి పథకాలు ఎందుకు వర్తింప చేయలేదో సమాధానం చె ప్పాలని డిమాండ్ చేశ్శారు. గత ఎన్నికల సమయంలో అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర రాజధాని అమరావతిని కొనసాగిస్తామని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులను తెరపైకి తీసు కొచ్చి రాజధాని లేని రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే ఓట్లు అడగాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశం లో టిడిపి యువ నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ఖాదర్‌బాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, మార్చి 31 ప్రభాతవార్త

పట్టణంలో పుట్లూరురోడ్డులో వున్న పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన పుట్లూరు మండలం మడ్డిపల్లి గ్రామానికి చెందిన పంతం వెంకటరామిరెడ్డి కుమారుని వివాహ వేడుకకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకా

04ATP31_04ATP31.qxd 01-04-2024 AM 12:03 Page 1

టీడీపీను పింఛన్‌దారులవద్ద చెడ్డ చేయాలని దుర్మార్గపు ఆలోచన..!

-ఇంతపెద్ద యంత్రాగం ఉన్నపుడు ఇంటివద్దే పింఛన్లు పంపిణీ చేయలేరా? - ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ - ఉరవకొండలో 4వ రోజు విస్తృతంగా కొనసాగిన ఇంటింటి ప్రచారం

ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీను పింఛన్ లబ్దిదారులవద్ద చెడ్డ చేయాలనే దుర్మార్గపు ఆలోచనను పాలకులు చేస్తున్నారని ఈ విషయం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి ఫోన్‌కాల్ లీక్ ద్వారా స్పష్టమైందని ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ అన్నారు. నియోజకవర్గ కేంద్రం ఉరవకొండ పట్టణంలో 4వ రోజు ఆయన బ్రాహ్మణ, తలారి వీధి, మాలగేరి ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గార్యంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలుత స్థానిక సు బ్రమణ్యేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి 6 గ్యారంటీలను వివరించే కరపత్రా లను పంపిణీ చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేశాం గ్రామస్థాయి వరకు మా యంత్రాంగం ఉంది అన్నటువంటి ప్రభుత్వ యం త్రాగం ముసలివాళ్ళకు పింఛన్లు పంపిణీ చేయడానికి మాత్రం సిద్ధం లేదని ఎద్దేవా చేశారు. కావాలనే దురుద్దేశంతో కుట్రపూరితంగా వృద్ధులం దరినీ సచివాలయాలకు పిలిచి పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం కుట్ర పన్నింద న్నారు. ఎన్నికల సంఘం వాలంటీర్లను పింఛన్లు పంపిణీ చేయవద్దని అన్నా రేగాని సచివాలయ ఉద్యోగులను ఇంటికి పంపి పింఛన్లు పంపిణీ చేయవద్దని ఎక్కడా చెప్పలేదన్నారు. ఎలాగైనా సరే టీడీపీ వస్తే పరిస్థితి ఇలా ఉంటు ందని చూపించాలని దురా ర్మార్గపు ఆలోచనను పాలకులు చేస్తున్నారన్నారు. వందలు, వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని వారు లబ్దిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసేలా చూడాలని ప్రభుత్వాన్ని, ఆ దిశగా ఆదేశాలు ఇవ్వాలని ఎన్నికల కమీషన్‌ను కోరుతు న్నామన్నారు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ స్థానిక నూరానీ మస్జీద్‌లో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తాగునీట కుళాయిలు పాలకులకు ఆదాయ వనరుగా మారాయి :

ఉరవకొండ పట్టణంలో తా గునీటి కుళాయిలు పాలకుల కు ఆదాయ వనరుగా మారా యని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ విమర్శించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎవరై నా కుళాయిలు వేసుకో వాలని అనుకుంటే అందుకు 5 నుంచి 7వేల రూపాయలు డిపాజిట్ రూపంలో చెల్లించేవారని ఆ సొ మ్ము ప్రభుత్వ ఖజానాకు చేరేందన్నారు. అలా ప్రజల కష్టార్జితం రూపా యి రూపాయి కూడబెట్టగా అది 5 కోట్ల రూపాయలకు చేరింద న్నారు. ఆ డబ్బు కష్టకాలంలో ఉపయోగపడుతుందని అనుకుంటే ఉరవకొండ డబ్బును తీసుకెళ్లి అనంతపురంలో కాంట్రాక్టులకు చెల్లించినా ఇక్కడి అధికార పార్టీ నేతలు మౌనం వహించారన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో అనేక కుళాయిలు వేశారని ఒక్కో కుళాయికు 5 నుండి 10వేల రూపాయలు తీసు కున్నారని ఆ డబ్బు ప్రభుత్వ ఖజానాకు ఎంత వచ్చిందో చెప్పాలన్నారు. కేం ద్రంలోని మోదీ ప్రభుత్వం జల్ జీవన్ మీషన్ కింద ఇంటింటికీ ఉచిత కుళా యిలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టగా ఇక్కడ కొంత మంది కుళాయిలకు డబ్బు లు వసూళు చేసుకొని తమ జేబుల్లోకి వేసుకున్నారన్నారు. ఉరవకొండలో తాగునీటి కష్టాలకు కారణం ఎవరో పాలకులు ప్రజలకు చెప్పాలని ఆ యన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఎన్.విజ యభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, పట్టణ అధ్యక్షుడు మాది నేని రా మాంజినేయులు, నాయకులు రేగటి నాగరాజు, వి.సుంక రత్నమ్మ, పి.రా జేష్, ప్యారం కేశవానంద, యేళ్ళ తిమ్మప్ప, దండా క్రిష్ణప్రసాద్, పాల గోవి ందు, సుంకన్న, జగదీష్, రమేష్, ప్యారం భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే, టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్

ఆదర్శవంతమైన వాలంటీర్ల సేవలను నిలిపివేయడం దుర్మార్గమైన చర్య

-వాలంటీర్ల సేవలు కొనసాగేలా ఎన్నికల కమీషన్ పునరాలోచించాలి..! -సిటిజన్స్ ఫ్రమ్ డెమోక్రసీ సంస్థ ముసుగులో చంద్రబాబు కుట్ర చేశారు - సేవలను అడ్డుకొంటున్న వారికి ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలి -మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి -ఇందిరా నగర్ కాలనీలో ఇంటింటికీ మన విశ్వన్న ఎన్నికల ప్రచారం

ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త

ఆదర్శవంతమైన సేవలను అందిస్తున్న వాలంటీర్ల సేవలను నిలిపివేయడం దురా ర్మగైన చర్యని ఎన్నికల కమీషన్ ఈ విష యమైన పునరాలోచించి సేవలు యధావిధిగా కొనసాగేలా వెం టనే ఆదేశాలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం ఆయ న పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో 'ఇంటింటికీ మన విశ్వన్న' ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించి వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వై.విశ్వే శ్వరరె డ్డి మీడియాతో మాట్లాడుతూ సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ, ఇతరత్రా సేవా కార్యక్రమాల్లో వాలంటీర్ల సేవలను రాష్ట్ర ప్రజలందరూ అభినందిస్తున్నారన్నారు. వాలంటీర్లు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొం టున్నటువంటి నిర్ణయాలను అమలు చేసే వారధులుగా ఉన్నారని వారు చేస్తున్న సేవలవల్ల ఈరోజు దళారీతనం, అవినీతి అంతా పూర్తిగా తగ్గిపోయి ందన్నారు. వాలంటీర్లంటే ప్రతిపక్ష పార్టీలు ముఖ్యంగా చంద్రబాబుకు భయం పట్టుకుందని వాంలటీర్లు అందిస్తున్న సామాజిక సేవల కారణంగా వారికి పుట్టగతులు ఉండవని అర్థమై కుహనా తెలుగుదేశం మేధావులతో నిమ్మగడ్డ రమేష్ ఆధ్వర్యంలో నడుస్తున్న సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ ద్వారా పిటీషన్ వేయించగా వాలంటీర్ల సేవలను నిలిపివేస్తూ ఎన్నికల కమీషన్ నిర్ణయం తీసుకునేలా చేయగలిగారు. నిమ్మగడ్డ రమేష్ ఇదివరకు జగన్ ప్రభుత్వానికి అన్నివిధాల ఆటంకాలు కల్పించాలని ప్రయత్నించి అపఖ్యాతి పాలైన విషయం తెలిసిందేనన్నారు. ప్రభుత్వం చేసే మంచి పనులను డెమోక్రసీ పేరుతో కోర్టులకు వెళ్లి అడ్డు కోవడమే వారి విధానమని విమర్శి ంచారు. డెమోక్రసీ అని పేరు పెట్టుకున్న వారు ఇంత పారదర్శకంగా కులాలు, మతాలు, వర్గాలు అని తేడా చూడకు ండా ఇంటింటికీ వెళ్లి మానవ తాదృక్పదంతో చేస్తున్న సేవలను అడ్డుకోవడం డెమోక్రసీ ఎలా అవుతుందో వారు అర్థం చేసుకోవాలని వారి కుట్రలను ప్రజలు అసహించుకొం టున్నా రన్నారు. వృద్ధు లు కాళ్లమీద కాళ్ళు వేసుకొని పింఛన్లు అందుకునే విధా నాన్ని ఇబ్బందు లపాలు చేయడానికి ఈరోజు చంద్రబాబు ఎన్నికల కమీషన్, కోర్టులను వినియోగించు కున్నాడన్నారు. తెలుగుదేశం పార్టీ వైఖరిను ప్రజలు అసహిం చుకొంటున్నారని ఎన్నికల కమీషన్ పునరాలో చించి రేపటి నుంచే వాలంటీర్ల ద్వారానే పింఛన్లు ఇచ్చే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నామన్నారు. ప్రజలు ఇలాంటి అభివృద్ధిని, సేవలను అడ్డుకొంటున్న వారి కుట్రలను గమనించి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి. ప్రతిపక్షం నిర్మాణాత్మక పాత్ర పోషిస్తూ ప్రభు త్వం ఎక్కడైనా తప్పటడుగులు వేస్తే సక్రమమైన మార్గంలో పోయేలా హెచ్చరించాలిగాని ఇలా వ్యవహరించడం దారుణమన్నారు. ఎన్నికల కమీ షన్ ఇలాంటి నిర్ణయాలతో ప్రజలకు వ్యతిరేకం కావద్దని సూచించారు. ఈ కార్య క్ర మంలో సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, మార్కెట్ యార్డు చైర్మెన్ బోయ సుశీల మ్మ, కమ్మ, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ల డైరెక్టర్లు బి.తేజో నాథ్, కె.గోవిం దు, జోగి వెంకటేష్, టౌన్ బ్యాంకు అధ్య క్షుడు చంగల మహేష్, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, నాయకులు యం. అశోక్‌కుమార్, సి.పి.వీరన్న, యం.బసవరాజు, బి.ఆసీఫ్, గట్టు ఎర్రిస్వామి, కొత్తపల్లి హరి, కరూరు వెంకటేష్, సుద్దల వెంకటేశ్వర్లు యాద వ్, అంగదాల అంజి, వడ్ల సలీం, జి.కె.సుబ్బలక్ష్మి, వశికేరి మల్లికార్జున, గురి కాల ఓబు ళమ్మ, డి.శర్మన్, శ్రీనివాసరెడ్డి, ఎం.సి. ప్రభావతి, కమ్మటి రామాంజి నేయులు, జోగి భీమన్న, బి.మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

దోసెలు అమ్ముతున్న మహిళతో మాట్లాడుతున్న వై.విశ్వేశ్వరరెడ్డి

వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు ఎంపి, 14 ఎమ్మెల్యే సీట్లు గెలవబోతున్నాం

- ఎందరో టిడిపి నేతల పేర్లు రెడ్ బుక్‌లో రాసుకుని టికెట్లు ఎగరగొట్టారు.. - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వెల్లడి

అనంతపురం, మార్చి 31 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడులో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రజా గళం పేరుతో ఇటీవల పెట్టిన మీటింగ్‌కు జనాలే లేరు. ఏదో పేపరులో రాసు కుంది, చదువుకుంటూ పోయారు తప్ప ఒక మాజీ ముఖ్యమంత్రి స్థాయికి తగ్గట్టు మాట్లాడలేదు అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వ్యాఖ్యా నించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ.. రాప్తాడు సిద్ధం సభ కొట్టిన దెబ్బకు రాష్ట్ర వ్యాప్తంగా తెలు గుదే శం పార్టీ గిజగిజ గజగజలాడుతోంది అన్నారు. టికెట్టు అమ్ముకోవడమే టిడిపి అధినేత చంద్రబాబు అజెండా 2వేల కోట్లు వసూళ్లు చేసుకుని బిజెపి పెద్దలతో కేసులు మాఫీ చేసుకోవాలన్నదే చంద్రబాబు ఎత్తుగడ అని రాప్తాడు ఎమ్మెల్యే మండి పడ్డారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో జగన్ వెంట జన సునామీ నడుస్తోంది. రాత్రి ఒంటి గంటైనా ఆయనను చూసేందుకు ఎదురు చూస్తున్నారు. జనం గుండెల్లో నిలిచిపోయేందుకు జగన్ మోహన్‌రె డ్డి చేసిన కార్యక్రమాలు, పథకాలే, వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంను చేసేందుకు తామంతా సంసిద్ధంగా ఉన్నట్లు ప్రజలు మద్దతుగా నిలు స్తున్నారు. ఇప్పటిదాకా బస్సు యాత్ర సాగిన కడప, కర్నూలు, అనంత పురం జిల్లాల్లో జనం అంతా జగన్ వెంటనే ఉన్నారని ఆయన వెల్లడించారు. మరోవైపు ప్రజలకు మంచి చేసి ఓట్లు అడిగే పరిస్థితి లేని చంద్రబాబు, చెప్పుకోవడానికి చేసిన మంచి ఏమి లేక వైఎస్ఆర్‌సిపి అభ్య ర్థులపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. మొన్న రాప్తాడు సమావేశం లోనూ అవే అప ద్దాలు చెప్పారన్నారు. 14 ఏళ్లు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండి, పరిటాల కుటుంబం 25 ఏళ్లుగా మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా ఉండి చేయలేని అబి వృద్ధిని తాము చేసి చూపించామన్నారు. తాము అధికారంలోకి వస్తే ఈ అభివృద్ధిని కొనసాగిస్తామని చెప్పుకోవడం తప్ప వేరే గత్యంతరం లేదని వ్యాఖ్యానించారు. 3వేల మందిపై తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కేసులు పెట్టించాడని పరిటాల సునీత మాట్లాడుతోంది. నేను 30కేసులు ఎక్కడైనా అక్రమంగా పెట్టినట్లు చూపించండి, ప్రజా కోర్టులో తేల్చుకుందాం, ఆమె ప్రచారం లోనూ కేవలం ప్రజల ను రెచ్చగొడుతూ వర్గాలుగా విభజించి లబ్ది పొందాలని చూ స్తున్నారన్నారు. మేం అధి కారంలోకి వస్తే వాలెంటీర్ల సం గతి తేల్చుతాం అంటావు, వై ఎస్ఆర్ సిపి నాయకులను ఊ ళ్లొదిలిస్తామంటున్నారని ఆ యన వెల్లడించారు. నువ్వు మీ ఆయన 25 ఏళ్లపాటు అధికా ర లో ఉన్నారు. మీరు ఏమి సాధి ంచారు. ఎంతసేపు ప్రజలను వర్గాలుగా విభజించి విడిపోయిన వర్గంతో ఓట్లు వేయించుకోవాలనే పాత సంప్రదాయాన్ని అమలు చేస్తున్నావు తప్ప నియోజకవర్గానికి పలానా మంచి చేశామని, మళ్లీ వస్తే పలానా మంచి పని చేస్తామని ఎక్కడా చెప్పుకోవడం లేదన్నారు. ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ప్రజలు ప్రశాంత తను, అభి వృద్ధిని, సంక్షేమాన్ని కోరుకుంటున్నారు. ఎమ్మెలే్య ప్రకాష్‌రెడ్డి ప్రత్యేకంగా మాజీ మంత్రి పరిటాల సునీతను ఉద్దేశించి వ్యాఖ్యా నించారు. తోపుదుర్తి ఎమ్మెల్యేగా ఉన్న ఐదేళ్లలో ఎక్కడ అక్రమ కేసులు లేవు. దాడులు లేవు, హ త్యలు లేవు, దౌర్జన్యాలు, భూ ఆక్రమణలు లేవు, ఇవన్నీ మీ హయాంలో జరిగాయన్నారు. అనంతపురం జిల్లాలో ఎన్నడూ పార్టీ జెండా మోయ న టువంటి వారికి టికెట్లు వచ్చి వందల కోట్లు వసూళ్లు చేశారని ఎమ్మెల్యే ఆరో పించారు. టిడిపి అంటే టికెట్లకు డబ్బులు పంచుకునే పార్టీలా మారిం దన్నా రు. ఎన్నికల్లో ప్రజాబలంతో గెలవలేని తెలిస్తే.. నిమ్మగడ్డ ప్రసాద్ అధ్యక్షతన ఉన్న సంస్థతో పదేపదే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి వాలెంటీర్లు పింఛన్లు పంచకుండా అడ్డుకున్నారన్నారు. చివరకు తండ్రి కొడుకుల చేతుల్లో రెడ్‌బుక్స్ మాత్రమే మిగులుతాయన్నారు. టికెట్లు అమ్ము కుం టూ మీ పార్టీ నాయకుల పేర్లు రాసుకున్నట్లున్నారన్నారు. అనంతపురంజిల్లాలో ప్రభాకర్ చౌదరి, ఉమా మహేశ్వరనాయుడు, జితేంద్ర గౌడ్, పరిటాల శ్రీరామ్, ని మ్మల కిష్టప్ప పేర్లు రాసుకున్నట్లున్నారన్నారు. విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు ధనుంజయ్‌యాదవ్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

పింఛను కానుకకు కష్టాలు తప్పవేమో..!

తాడిపత్రి, మార్చి31, ప్రభాతవార్తః రాష్ట్ర వ్యాప్తంగా 58 నెలలుగా వాలంటీర్ల చేతుల మీదుగా సాగుతున్న పింఛను కానుక పంపిణీకి కష్టాలు తప్పేలా లేవు. తెదేపాకు ఏజెంట్‌గా పనిచేస్తున్నాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో నడుస్తున్న సిటిజన్ ఫర్ డెమొక్రసీ అనే ఫోరమ్ చేసిన ఫిర్యాదును పరిశీలనకు తీసుకొని ఎన్నికల సంఘం పింఛను పంపిణీకి వాలంటీర్లను దూరంగా పెట్టేలా నిర్ణయం తీసు కుంది.వాలంటీర్లను పింఛను పంపిణీకి దూరంగా పెట్టడంతో వృద్ధులు, వికలాంగులకు అష్టకష్టాలు తప్పేలా లేవు. ఉదయాన్నే గడప గడపకు వచ్చి లబ్ధి దారులకు పింఛను పంపిణీ చేస్తున్న వాలంటీర్లకు కొన్ని నిబంధనలు విధించి పింఛన్ల పంపిణీ చేపట్టింటే అవ్వాతాతలకు వేసవిలో వేదన ఉండేది కాదని పలువురు పేర్కొంటున్నారు. గ్రామాలకు దూరంగా ఉన్న సచివాల యాల వద్దకు మండే ఎండల్లో వృద్ధులు, వికలాంగులు వెళ్లి ఎంతకాలం వేచిచూడాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఏప్రిల్ నెలలో 3వ తేదీ నుంచి పింఛను కానుక పంపిణీ చేపట్టనున్నట్లు అధికారులు చెబుతున్నారు. లబ్ధిదారులు గుర్తింపు కారు ్డతో పాటు బయోమెట్రిక్ వేసి పింఛను పొందాలని అధికారులు చెబుతుండటంతో కొత్తగా పంపిణీ చేపట్టనున్న సిబ్బంది సాంకేతి క సమస్యలను తట్టుకొని లబ్ధి దారులకు ఏ మేరకు పిం ఛన్ల పంపిణీని పూర్తి చేస్తారోనని లబ్ధిదారుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. తాడిపత్రి నియో జక వర్గంలో 104 సచివాల యాల పరిధి లోని 55,846 మంది పింఛను లబ్దిదా రులకు దాదాపు రూ. 16.75 కోట్లు పంపిణీ చేయాల్సి ఉంది. పిం ఛను పంపిణీ కార్యక్రమానికి వాలంటీర్లను దూరం పెట్టడం వల్ల ఇబ్బందులకు గురయ్యే లబ్ధిదారులు ఇందుకు పరోక్ష కారణమైన తెదేపాను అసహ్యిం చుకోవడం ఖాయమని, అది రాజకీయంగా తమకు కలిసివస్తుందని వైకాపా నాయకులు అభి ప్రాయపడుతున్నారు.

పంచాయతీ కార్యాలయాల వద్ద పింఛనుకై ఎదురు చూస్తున్న వృద్ధులు(దాచిన చిత్రం)

జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది

- టిడిపి ఎంపి అభ్యర్థి బికె పార్థసారథి విమర్శలు

హిందూపురం, మార్చి 31 ప్రభాతవార్త

పట్టణంలోని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ హిందూపురం ఎంపి అభ్యర్థి బికె పార్థసారథి ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ జగన్ పార్టీని ఎందుకు ఓడిం చాలంటే 85 శాతం హామీలు ఎగ్గొంటినందుకు అన్నారు. మద్యం నిషేధం చేసి ఓటు అడుగుతానన్న హామీపై మాట తప్పి మడమ తిప్పాడని, నాశిరకం మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాన్ని నాశనం చేశారన్నారు. లివర్, కిడ్నీలు చెడిపోయి 30 వేల మంది ప్రాణాలు పోయి వారి భార్యల మాం గళ్యాలు మంటగలిపినందుకు జగన్ పార్టీని ఓడించాలి. కరెంట్ రేట్లు పూర్తిగా తగ్గిస్తానని హామీపై మాట తప్పి కరెంట్ రేట్లు 9 మార్లు పెంచి 64 వేల కోట్ల భారం మోపాడు. స్మార్ట్ మీటర్లు, మోటర్లకు మీటర్ల కొనుగోలులో 15 వేల కోట్లు దోచుకున్నారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పాడు. మెగా డిఎస్‌సిని దగా డిఎస్‌సి చేశాడు. ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ హామీకి విరుద్ధంగా జాబ్‌లెస్ క్యాలెండర్ చేశారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెచ్చి ఉద్యోగాల విల్లవం చేస్తానని మోసం చేశాడని విమ ర్శించారు. ఇసుక అక్రమ తరలింపు నివారిస్తానన్న హామి తలకిందులు చేశా డు. ఇసుక రేట్లు నాలుగు రెట్లు పెంచి 40 లక్షల మంది భవన నిర్మాణ కా ర్మికులకు ఉపాధి దెబ్బ తీశాడు. 125 వృత్తులు, వ్యాపారాన్ని నీరుగార్చా డు. ఇసుక అక్రమ వ్యాపారంలో జగన్ 50 వేల కోట్ల లూటీ చేశాడు. పెట్రో ల్, డీజిల్ ధరలు నియంత్రిస్తానన్న హామీపై మాట తప్పి మడమ తిప్పారు. చంద్రన్న పాలనలో 76 రూపాయలు వున్న పెట్రోల్, డీజిల్ రేట్లను జగ న్‌రెడ్డి 110 రూపాయలకు పెంచారు. దేశంలో ఏపి నెంబర్-1 స్థానంలో ధర లు, పన్నులు, చార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కొక్క కుటుంబంపై 8 లక్షల భారం మోపారు. జగన్ పదిచ్చి వంద దోచుకుంటున్నాడు. డ్రైవర్‌కు 10 వేలు ఇచ్చి పెట్రోల్, డీజిల్, పోలీసు జరిమానాలు, గ్రీన్ ట్యాక్స్, మద్య ం రేట్లు పెంచి లక్ష కొట్టేస్తూ మోసం చేస్తున్నాడు. 25 లక్షల ఇళ్ల నిర్మాణంపై మాట తప్పాడు. అగ్గిపెట్టె ఇంటి నిర్మాణం పేరుతో పేదల్ని అప్పుల పాలు చేశాడు. టిడ్కో ఇళ్లను తాకట్టు పెట్టి 10 వేల కోట్ల అప్పులు తెచ్చాడు. ఎన్ని లక్షలైనా అందరిని చదివిస్తానన్న హామీపై మాట తప్పాడు. చంద్రన్న 16 లక్షల మందికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వగా దాన్ని జగన్‌రెడ్డి 9 లక్షల మందికి కుదించాడు. అంగన్‌వాడీలకు తెలంగాణ కంటే వెయ్యి ఎక్కవ ఇస్తా హామిపై మాట తప్పాడు. రైతు భరోసా 13,500 రూపాయలు ఇస్తానని 7,500 రూపాయలకు కుదించాడు. కౌలు రైతులందరికి వడ్డీ లేకుండా రుణాలు ఇస్తామన్న హామీపై మాట తప్పాడు. లీటరు పాలకు 4 రూపాయల సబ్సిడీ ఇస్తానన్న హామీపై మా ట తప్పాడు. ప్రాజెక్టులన్నీ యుద్ధ ప్రాతి పదికన పూర్తి చే స్తానన్న హామీపై మాట తప్పా డు. పోలవరం నిర్వాశితులకు 19 లక్షలు ఇస్తానన్న హామీపై మాట తప్పాడు. వాషింగ్టన్ లాం టి రాజధాని నిర్మిస్తానన్న హా మీపై మాట తప్పాడు. కాంట్రాక్ట్ ఉద్యోగ లందరిని రెగ్యు లరైజ్ చేస్తానన్న హామీపై మాట తప్పాడు. ఉద్యోగులకు సకాలంలో డిఎ ఇస్తానన్న హామి పై మాట తప్పాడు. సిపి ఎస్ రద్దుపై మాట తప్పాడు. ఎంత మంది పిల్లలున్నా అమ్మ ఒడి ఇస్తానన్న హా మిపై మాట తప్పాడు. అన్న క్యాంటీన్లు కొనసాగి స్తామన్న హామిపై మాట తప్పాడు. ఇమాం, మౌజ్‌లకు నెలకు 15 వేలు ఇసా ్తనన్న హామిపై మాట తప్పాడు. ఫాస్టర్లకు ఇళ్లు కట్టిస్తామన్న హామీపై మాట తప్పాడు. అసైన్డ్ భూములను పరిరక్షి స్తామని హామి ఇచ్చి దానికి విరుద్ధంగా 14 లక్షల ఎకరాల కబ్జా చేశారు. పండుగలకు బస్ చార్జీలు తగ్గిస్తామన్న హామికి విరుద్ధంగా మూడు మార్లు పెంచారు. అద్భుతమైన రోడ్డు వేయి స్తాన న్న హామిపై మాట తప్పి మడమ తిప్పాడు. ఇలా 85 హామీలు అమలు చేయలేదు. 99 శాతం చేశానని అపద్దాలు చెబుతున్నారు. వంద చంద్రన్న సంక్షేమ పథకాలు రద్దు చేసిన పేదల ద్రోహి జగన్. అన్న క్యాంటీన్లు, పండు గలకు కానుకలు, నిరుద్యోగ భృతి, విదేశీ విద్య, చంద్రన్న బీమా, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, ఆదరణ లాం టి వంద చంద్రన్న సంక్షేమ పథ కాలను రద్దు చేసిన జగన్‌రెడ్డి లక్ష కోట్ల రూపాయల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించి సామాజిక న్యాయం గొంతు కోశారు. దారి మళ్లించిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు చెందిన 14 లక్షల ఎకరాల భూ ములను కబ్జా చేశారు. కడప జిల్లా, ఒంటిమిట్ట మండలంలో చేనేత కార్మికుని భూమిని వైకాపా నేత కబ్జా చేయగా అతని కుటుంబంలో ముగ్గురు ఆత్మ హత్య చేసుకున్నారు. 1.40 లక్షల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయ లేదు. 50 వేల ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయలేదు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యో గాలు భర్తీ చేయలేదు. 5 వేల జీతంతో వాల ంటీర్లను పెట్టి ఉద్యోగాలు ఇచ్చానని మోసం చేస్తున్నారని ఆయన పేర్కొ న్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్‌కుమార్, బిసి విభాగం రాష్ట్ర కార్యదర్శి బేవనహళ్లి ఆనంద్‌కుమార్, మీడియా పార్లమెంట్ కో ఆర్డినేటర్ చంద్రమో హన్‌యాదవ్, న్యాయవాది శివశంకర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపి అభ్యర్థి బికె పార్థసారథి

రాయదుర్గం అభివృద్ధి కోసం ప్రత్యక మ్యానిఫెస్టోను విడుదల చేస్తాం

రాయదుర్గం పరిస్థితిని స్థితిగతులను ప్రత్యక్షంగా చూశాను... మెగా డిఎస్సీ అంటూ దగా చేసిన జగన్‌మోహన్‌రెడ్డి....మాజీ మంత్రి, రాయదుర్గం టిడిపి అభ్యర్థి కాలవ

రాయదుర్గం, మార్చి 31 ప్రభాతవార్త:

2014 నుండి 2024వరకు రాయదుర్గం స్థితిగతులను ప్రత్యక్షంగా చూ శాను, ఈ ఐదేళ్లల్లో ఎలా అభివృద్ధి చేయాలో ప్రణాళికలతో ప్రత్యేక మ్యా నిఫెస్టోను త్వరలోనే ప్రకటిస్తామని తెలుగుదేశం అభ్యర్థి, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని 23వ వార్డులో వైయస్ఆర్‌సీపీ మహిళా కౌన్సిలర్ పద్మజ తెలుగుదేశం పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమెకు తెలుగుదేశం కండువా వేసి సాదారంగా ఆహ్వానించారు. ఆమెతోపాటు బందువర్గం, సహ చరులు 30కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు చంద్రబాబు చల్లని పాలన కావాలని కోరుకుంటున్నారని, ఆంధ్రప్రదేశ్‌కు టిడిపి అవసరం ఉందని పేర్కొన్నారు. రాయదుర్గం బాగు కోసం స్థానిక వార్డు ప్రజల అబి. వృద్ధి కో సం ఓ సీనియర్ మహిళా నాయకురాలు తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషదాయకమని అన్నారు. నేను ఎంపిగా ఉన్న సమయంలోనే పద్మజ టిడిపి కౌన్సిలర్‌గా ఉండన్నారు. ఆమె పార్టీలోకి రావడం వల్ల వార్డులో మరింత భలోపేతం కానున్నందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడు ఎన్ని కలు వచ్చినా టిడిపి, జనసేన, బిజెపి కూటమి విజయం ఖాయమని, అధికారం లోకి రావడం తథ్యమన్నారు. 2014 నుండి దుర్గం నియోజకవర్గం లో తెలి యని పల్లె లేదు, తెలియని నాయకుడు లేడు, ప్రజల స్థితిగతులు క్షుణంగా తెలుసుకున్నానని అందుకే రాయదుర్గం అభివృద్ధికి ఎలా చేస్తే బాగుం టుందన్న ఆలోచనలతో ప్రత్యేక మ్యానిఫెస్టోను ప్రకటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా, మంత్